# నివాస్ న్యూస్

## తెలుగు దిన పత్రిక

సంపుటి : 01 సంచిక : 314 ఎడిటర్ : బజ్జుర్ల శ్రీనివాస్, ప్రకాష్ జాదవ్, శనివారం.08.03.2025 పేజీలు :6 వెల : రూ.4


## రిపోర్టర్లు కావలెను

నివాస్ న్యూస్ దినపత్రికలో పనిచేయుటకు తెలంగాణ, ఆంధ్రప్రదేశ్ రాష్ట్రాలలో అన్ని జిల్లాల వారీగా స్టాఫ్ క్రైమ్ రిపోర్టర్లు నియోజక వర్గాల వారీగా ఆర్ సి ఇన్‌చార్జిలు మరియు రిపోర్టర్లు కావలెను

ఫోన్ నెంబర్ : 8099995078
97058 52875

## నివాస్ న్యూస్ డిజిటల్ పేపర్ కోసం స్కాన్ చేయండి


## వచ్చేవారం నుంచి ఇందిరమ్మ ఇండ్లు మంజూరు

### తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి



నివాస్ న్యూస్ ప్రతినిధి

ఖమ్మం / పాలేరు :-వచ్చేవారం నుంచి రాష్ట్ర వ్యాప్తంగా నియోజకవర్గానికి 3500 ఇందిరమ్మ ఇండ్లు ఇచ్చే కార్యక్రమాన్ని ప్రారంభిస్తామని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ప్రకటించారు. శుక్రవారం నాడు పాలేరు నియోజకవర్గంలోని కూసుమంచి ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో మంత్రిగారు మాట్లాడుతూ పేదవారి ప్రభుత్వం కావాలని ఇందిరమ్మ రాజ్యం తెచ్చుకుని ఈ రోజుతో 15 నెలలు అయ్యిందని గత ప్రభుత్వ నిర్వాకం వల్ల రాష్ట్ర ఆర్థిక పరిస్థితి అస్తవ్యస్థంగా తయారైందని అయినా కూడా తెలంగాణ ప్రజానీకానికి ఎన్నికలలో ఇచ్చిన హామీలను ఒక్కొక్కటి అమలు చేసుకుంటూ ముందుకెళ్తున్నామన్నారు. అర్హులైన వారికి అందరికీ రేషన్ కార్డులు ఇస్తాం,రాష్ట్ర ఆర్థిక పరిస్థితులు బాగోలేని కారణంగా తులం బంగారం లేటవుతుంది. ఆనాటి ప్రభుత్వం అభివృద్ధి పేరుతో అరాచకం సృష్టించింది. వాటన్నింటినీ గాడిన పెడుతూ అభివృద్ధి, సంక్షేమం చేపడుతున్నాం. ఎక్కడ తగ్గకుండా సంక్షేమ కార్యక్రమాలు చేపట్టాం. పేదవారి కోసం ఇందిరమ్మ ప్రభుత్వం చిత్త శుద్ధితో పని చేస్తోంది. ఇచ్చిన ప్రతి మాటను..హామీని ఆలస్యమైనా నిలబెట్టుకుంటామని మంత్రి పొంగులేటి తెలిపారు.

## అంతర్జాతీయ మహిళా దినోత్సవ సందర్భంగా రేపు పరేడ్ గ్రౌండ్ వేదిక ఇందిరా మహిళా శక్తి మిషన్ 2025

### ఈ ఏడాది మహిళా స్వయం సహాయక బృందాల విజయాలతో పాటు భవిష్యత్తు కర్తవ్యాలను నిర్దేశిస్తూ ఇందిరా మహిళ శక్తి మిషన్ - 2025 మహిళల ఆర్థిక స్వేచ్ఛ, ఉపాధి కల్పన, సంపద సృష్టి పై ఫోకస్

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7

ఐకమత్యమే మహాబలం అనే నానుడిని నిజం చేసేలా ఒకే గొడుగు కిందకు గ్రామీణ, పట్టణ స్వయం సహాయక సంఘాలు స్వయం సహాయక సంఘాల పరిధిని విస్తృతపరిచేలా సభ్యుల అర్హత వయసు పెంపు కిశోర బాలికలు, వయోవృద్ధుల ఆర్థిక భద్రత, సామాజిక మద్దతు కోసం నూతన స్వయం సహాయక సంఘాలు సభ్యుల కనీస వయస్సు 18 సంవత్సరాల నుంచి 12 సంవత్సరాలకు తగ్గింపు, గరిష్ట వయసు 60 సంవత్సరాల నుండి 65 సంవత్సరాలకు పెంపు

ఈ ఏడాది విజయాలు

మహిళా సంఘాలకు రూ. 21,632 కోట్ల రుణాలు

2,25,110 సూక్ష్మ, మధ్య తరహా సంస్థల ఏర్పాటు

రూ. 110 కోట్లతో 22 జిల్లాల్లో చురుకుగా ఇందిరా మహిళా శక్తి భవనాల నిర్మాణం

రాష్ట్రవ్యాప్తంగా అందుబాటులోకి 214 ఇందిరా మహిళా శక్తి క్యాంటీన్లు

గ్రామీణ ఉత్పత్తులను ప్రపంచ మార్కెట్ తో అనుసంధానించడం కోసం మాదాపూర్ లోనీ శిల్పారామంలో రూ. 9 కోట్లతో ఇందిరా మహిళా శక్తి బజార్ ప్రారంభం మహిళా సంఘాలకు పాఠశాల యూనిఫామ్ కుట్టే పనిని అప్పగించడం ద్వారా రూ. 30 కోట్ల ఆదాయం ప్రతి ప్రభుత్వ



పాఠశాలలో మహిళా సంఘాల ద్వారా అమ్మ ఆదర్శ పాఠశాల కమిటీల ఏర్పాటు. అమ్మ ఆదర్శ పాఠశాలల ఆధ్వర్యంలో ఇప్పటికే రూ. 634 కోట్ల విలువగల 23,701 పనులు మహిళా సంఘ సభ్యులకు రెండు లక్షల రుణ బీమా, 10 లక్షల ప్రమాద బీమా 400 మందికి రూ. 40 కోట్ల ప్రమాద బీమా చెల్లింపు 32 జిల్లాల్లో అందుబాటులోకి 32 మొబైల్ ఫిష్ రిటైల్ ట్రక్కులు, ప్రతి ట్రక్కుపై ఆరు లక్షల సబ్సిడీ మహిళా సంఘాల ద్వారా 1000 మెగావాట్ల సోలార్ విద్యుత్ ఉత్పత్తి కి ఏర్పాట్లు మహిళా సంఘాల ద్వారా 600 ఆర్టిసి అద్దె బస్సుల నిర్వహణ 32 జిల్లాల్లో మహిళా సమాఖ్యల పెట్రోల్ బంకులు తెలంగాణ మహిళా శక్తికి మరింత ఊతమిచ్చేలా ఇందిరా మహిళ శక్తి మిషన్ - 2025

## కేసీఆర్ కూడా అసెంబ్లీకి ఒక్క రోజే!

హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7

తెలంగాణ ప్రతిపక్ష నేత కేసీఆర్ ఒక్క రోజు అసెంబ్లీకి హాజరయ్యే అవకాశాలు కనిపిస్తున్నాయి. జగన్ తరహాలో అనర్హతా వేటు ముప్పును తప్పించుకోవడానికి ఇలా హాజరవ్వాలని అనుకుంటున్నారు. నిజానికి ఆయన గతంలో కూడాడ ఒక్క రోజు హాజరయ్యారు. బడ్జెట్ రోజున వచ్చి బడ్జెట్ విని వెళ్లిపోయారు. మళ్లీ బడ్జెట్ వినేందుకు వచ్చే చాన్స్ ఉంది. అసెంబ్లీకి అరవై పని దినాల పాటు రాకపోతే అనర్హతా వేటు వేసేందుకు నిబంధనలు అనుకూలంగా ఉన్నాయి. అయితే ఇప్పటి వరకూ ఏపీలో ఈ అనర్హతా వేటు రాజకీయం జరిగింది కానీ తెలంగాణలో మాత్రం ఒక్కరంటే ఒక్కరు కూడా ఇలాంటి ప్రకటనలు చేయలేదు. కాంగ్రెస్ నేతలు కూడా కేసీఆర్ అసెంబ్లీకి రాకపోతే అనర్హతా వేటు వేస్తామని హెచ్చరించలేదు. అయినా కేసీఆర్ కాంగ్రెస్ కు ఎలాంటి చాన్స్ ఇవ్వకూడదని అనుకుంటున్నారు. అందుకే ఒక రోజు హాజరు వేయించుకుంటే..మరో అరవై పనిదినాల వరకూ అసెంబ్లీ వైపు చూడాల్సిన అవసరం ఉండదు. కేసీఆర్ ఈ మధ్య కాలంలో అమెరికాకు వెళ్లాలనుకుంటున్నారు. అక్కడ కొంత కాలం గడిపి వచ్చిన తర్వాత పూర్తి స్థాయి రాజకీయాల్లో యాక్టివ్ అయ్యే అవకాశం ఉంది. అసెంబ్లీకి రెగ్యులర్ గా కేసీఆర్ హాజరవుతారని కానీ ఇంకా సమయం ఉందని బీఆర్ఎస్




వర్గాలు చెబుతున్నాయి. కేసీఆర్ పై అనర్హతా వేటు వేసేంత ధైర్యం కాంగ్రెస్ చేయకపోవచ్చు కానీ.. అలాంటి చాన్స్ ఇవ్వకూడదని బీఆర్ఎస్ అనుకుంటోంది. గతంలో సంపత్, కోమటిరెడ్డిలపై అనర్హతా వేటు వేశారు. ఆ కారణం వేరు. కేసీఆర్ సీనియర్. అందుకే ఒక్క రోజు హాజరు విషయంలో ఆయన గవర్నర్ ప్రసంగాన్ని కాకుండా.. బడ్జెట్ ప్రసంగాన్ని ఎంచుకుంటున్నారు. గవర్నర్ ప్రసంగానికి జగన్ హాజరయ్యారు. కానీ అది బిజినెస్ డే కాదని అసెంబ్లీ వర్గాలు ప్రకటించాయి.


## ఉమెన్స్ డే స్పెషల్ ఆఫర్ డాక్టర్ ఎం మయూరి అధర్వ హాస్పిటల్




ఫ్రీ ఓపి యు.ఎస్.జి స్కాన్. ఫ్రీ ల్యాబ్ టెస్ట్ సి బి పి / ఆర్ బి ఎస్ మరియు ఇతర ల్యాబ్ టెస్ట్ లకు 50% డిస్కౌంట్. అధర్వ హాస్పిటల్ 8 .3 .2025 10 గంటల నుండి సాయంత్రం 8 గంటల వరకు సంప్రదించవలసిన నంబరు డాక్టర్ ఎం మయూరి M.S (OBG) MRCOG.(GOLD MEDALIST


## కృష్ణాజిల్లాలో డిప్యూటీ సీఎం పర్యటన



విజయవాడ నివాస్ న్యూస్ మార్చి 7

ఈ రోజు కృష్ణా జిల్లా గన్నవరంలో డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ పర్యటన స్వర్ణ పంచాయతీ వెబ్‌సైట్‌ను ప్రభుత్వ పాలిటెక్నిక్ కాలేజీలో ప్రారంభించనున్న పవన్ కల్యాణ్

## యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం





హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7

ఎంటర్ప్రైజెస్ ప్రాంగణంలో మహిళా సాధికారత యాక్షన్ ప్లాన్ వర్క్ షాప్ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా హాజరైన మంత్రి సీతక్క, సే ర్ఫ్ సి.ఈ.వో దివ్యా దేవరాజన్ హాజరైన విద్యార్థులు, సిబ్బంది, సేర్ఫ్ కమ్యూనిటీ రిసోర్స్ పర్సన్స్, ఏపిఎం లు ప్రగతికి చిహ్నంగా మొక్కలకు నీరు పోసి వర్క్ షాప్ ను ప్రారంభించిన మంత్రి సీతక్క మంత్రి సీతక్క మహిళలందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవ శుభాకాంక్షలు అన్ని రంగాల్లో మహిళలకు సమాన అవకాశాలు సమాన వేతనాలు ఉండాలన్న లక్ష్యంతో అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని జరుపుకుంటున్నాం మహిళల కష్టానికి తగిన ఫలితం ఉండాలన్నదే మహిళా దినోత్సవ ఆవిర్భావానికి కారణంగా నిలిచింది భూగర్భం నుండి అంతరిక్ష రంగం వరకు అన్ని రంగాల్లో మహిళలకు అవకాశాలు రావాలి మహిళల కష్టానికి తగిన ఫలితం దక్కినప్పుడే నిజమైన మహిళా దినోత్సవం మహిళలు ఎంత ఎత్తుకు ఎదిగిన వివక్షత కొనసాగుతూనే ఉంది మహిళలు ఎమ్మెల్యేలు మంత్రులు ఐఏఎస్లు అయినా లైంగిక అసమానతలను ఎదుర్కొంటూనే ఉన్నారు ఒకప్పుడు మహిళలకు వ్యవసాయం, పరిశ్రమలు మాత్రమే ఉపాధి మార్గాలు కానీ ఇప్పుడు ఎన్నో రంగాల్లో మహిళలు రాణిస్తున్నారు అయినప్పటికీ మహిళల పట్ల సమాజంలో చిన్న చూపు పోవడం లేదు ప్రతి రంగంలో మహిళల ప్రస్థానాన్ని, వారి స్థానాన్ని సమీక్షించాలి లింగ సమానత్వం విషయంలో ఐక్యరాజ్యసమితి నిర్దేశించుకున్న లక్ష్యాలను ఎంత మేర మనం చేరుకోగలుగుతున్నామో అవలోకనం చేసుకోవాలి మహిళలకు సమానత్వం, సమాన అవకాశాలు రావాలి లింగ అంతరాలను తుంచితినే సమాజంలో సమానత్వం శారీరకంగా మహిళలకు ఎన్నో ప్రతికూలతలు ఉన్నాయి వాటన్నిటినీ అధిగమించి మహిళలు మందంజ వేస్తున్నారు మహిళల ప్రతికూలతలను దృష్టిలో ఉంచుకొని విధానాల రూపకల్పన జరగాలి ఆదిశలో ప్రజా ప్రభుత్వం ప్రయత్నాలు మొదలు పెట్టింది మహిళా అనుకూలంగా అత్యుత్తమ విధానాన్ని రూపొందించేందుకు కమిటీని ఏర్పాటు చేస్తున్నాం అనుభవజ్ఞులంతా సలహాలు సూచనలు చేస్తే, అనుగుణంగా నూతన విధానాన్ని రూపొందిస్తాం లింగ సమానత్వాన్ని సాధించడంలో మహిళా సంఘాల పాత్ర గణనీయంగా ఉంది మహిళా సంఘాలు మహిళలకు ఆర్థిక రక్షణతో పాటు సామాజిక భద్రత కల్పిస్తున్నాయి అని రంగాల్లో మహిళలకు ప్రజా ప్రభుత్వం ప్రాధాన్యతనిస్తోంది పెట్రోల్ పంపులు, ఆర్టీసీ అద్దె బస్సులను మహిళా సంఘాలకు కేటాయిస్తున్నాం అదా నీ అంబానీలకి ఫలితమైన సోలార్ విద్యుత్ ప్లాంట్లను ఆడబిడ్డలకు అందిస్తున్నాం త్వరలో మరిన్ని వ్యాపారాల్లోకి మహిళా సంఘాలను ప్రోత్సహించేందుకు ప్రయత్నాలు మొదలు పెట్టాము ఏడాది అనుకున్న లక్ష్యాలకు మించి మహిళలకు వడ్డీ లేని (మిగతా 3 లో)

## బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు జనం సిద్ధంగా ఉన్నారు: కేసీఆర్

నివాస్ న్యూస్ ప్రతినిధి

హైదరాబాద్: బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ నేడు ఎర్రవెల్లి ఫాంహౌస్ లో పార్టీ నేతలతో సమావేశమయ్యారు. వారికి భవిష్యత్ దిశానిర్దేశం చేశారు. తెలంగాణ ప్రజలు ఇవాళ కష్టాల్లో ఉన్నారని, కాంగ్రెస్ హామీలు నమ్మి మోసపోయి గోసపడుతున్నారని వ్యాఖ్యానించారు. కాంగ్రెస్ ప్రభుత్వ నిజస్వరూపం ఏంటో ప్రజలకు అర్థమైందని, ఎప్పుడు ఎన్నికలు వచ్చినా బీఆర్ఎస్ కు జై కొట్టేందుకు సిద్ధంగా ఉన్నారని కేసీఆర్ స్పష్టం చేశారు. బీఆర్ఎస్ తెలంగాణ ప్రజలు నిర్మించుకున్న రాజకీయ అస్తిత్వ పార్టీ అని స్పష్టం చేశారు. నేడు బీఆర్ఎస్ తోనే తమకు రక్షణ అని ప్రజలు భావిస్తున్నారని తెలిపారు. ఇక, ఏప్రిల్ 27కి బీఆర్ఎస్ పార్టీ పుట్టి పాతికేళ్లు కావొస్తుండడంతో రాష్ట్ర వ్యాప్తంగా ఘనంగా సిల్వర్ జూబ్లీ వేడుకలు నిర్వహిద్దామని పిలుపునిచ్చారు. ఇందులో భాగంగా వరంగల్ జిల్లాలో లక్ష మందితో సభ నిర్వహిద్దామని అన్నారు. త్వరలోనే సభా వేదిక స్థలాన్ని నిర్ణయిస్తామని చెప్పారు. కాగా, బీఆర్ఎస్ సిల్వర్ జూబ్లీ వేడుకల్లో యావత్ తెలంగాణ



సమాజానికి భాగస్వామ్యం ఉందని కేసీఆర్ అన్నారు. వరంగల్ సభ అనంతరం పార్టీని క్షేత్రస్థాయి వరకు బలోపేతం చేసి, కొత్త కమిటీలను నియమిస్తామని వివరించారు. పార్టీలో యువత, మహిళల ప్రాతినిధ్యం పెంచుతామని పేర్కొన్నారు.

# ఎంజీఎం ఆస్పత్రిలో చికిత్స పొందుతున్న వారిని పరామర్శించిన, డా:రాణా ప్రతాప్ రెడ్డి



నివాస్ న్యూస్ నర్సంపేట

చెన్నారావుపేట మండలం కోనాపురం శివారులో ప్రమాదవశాత్తు 40 మంది కూలీలతో వెళ్తున్న ట్రక్కు బోల్తాపడి ఒకరు మృతిచెందాగా ఇద్దరి పరిస్థితి విషమం, పలువురికి గాయాలు జరిగాయి.చెన్నారావుపేట మండలం జీడిగడ్డతండా నుండి నర్సంపేట మండలం ఇటుకాలపల్లి గ్రామానికి మిర్చి ఏరడానికి వెళుతుండగా జరిగిన ప్రమాదంలో గాయపడ్డ వారిని వరంగల్ ఏం జి ఏం ఆసుపత్రి లో చికిత్స పొందుతున్న విషయాన్నీ తెలుసుకున్న భారతీయ జనతా పార్టీ వరంగల్ జిల్లా ప్రధాన కార్యదర్శి డాక్టర్ గోగుల రాణా ప్రతాప్ రెడ్డి హాస్పిటల్ లో చికిత్స పొందుతున్న బాణోత్ ఈర్య,బానోత్ బుజ్జమ్మ,అంగోత్ రాములమ్మ పేషెంట్లను పరామర్శించడం జరిగింది. మరణించిన భూక్య, సుఖ్య కుటుంబాలను చికిత్స పొందుతున్న కుటుంబాలను వెంటనే ప్రభుత్వం ఆర్థికంగా ఆదుకోవాలని ఈ సందర్భంగా డిమాండ్ చేశారు.. చికిత్స పొందుతున్న వారికి మెరుగైన వైద్యం అందించే విధంగా డాక్టర్లలతో మాట్లాడి వారి కుటుంబ సభ్యులను పరామర్శించడం జరిగింది ఈకార్యక్రమంలో సీనియర్ నాయకులు మాజీ జిల్లా కార్యదర్శి సంగెం శంకర్ బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు జీడిగడ్డ తండ బిజెపి నాయకులు హరి తదితరులు పాల్గొన్నారు..

# కాచ్. వార్ గ్రామంలో ఘనంగా స్వయం పరిపాలన దినోత్సవం



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం లోని మండల పరిషత్ ప్రాథమిక.ఉన్నత పాఠశాల కాచ్ వార్ గ్రామంలో స్వయం పరిపాలన దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ప్రతిభ కనబరిచిన విద్యార్థులకు బహుమతులు అందజేశారు ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఎస్ నిర్మల ఉపాధ్యాయులు యు అనిత తదితరులు పాల్గొన్నారు.

# మక్తల్ లో సబ్ రిజిస్టార్ కార్యాలయ నిర్మాణానికి స్థలాల పరిశీలన



నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా.మక్తల్ నియోజకవర్గంలో. నూతన సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం కొరకు స్థల పరిశీలన చేసిన స్థానిక శాసనసభ్యులు డా. వాకిటి శ్రీహరి త్వరితగతిన సబ్ రిజిస్టర్ కార్యాలయ నిర్మాణం పూర్తి చేసేలా అధికారులకు సూచించారు. ఈ కార్యక్రమంలో మాజీ జడ్పీటీసీ లక్ష్మారెడ్డి మాజీ ఎంపీపీ చంద్రకాంత్ గౌడ్ మరియు ముఖ్య నాయకులు గ్రామ పెద్దలు తదితరులు పాల్గొన్నారు.

# అంజిరెడ్డికి అభినందనల వెల్లువ



పటాన్ చెరు: మార్చ్ 7 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఉమ్మడి కరీంనగర్ అదిలాబాద్ మెదక్ నిజామాబాద్ పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలలో ఘన విజయం సాధించిన చిన్నమైల్ అంజిరెడ్డిని ఈ రోజు రాంచంద్రాపురంలోని ఆయన నివాసంలో కలసిన తెలంగాణ గజిటెడ్ ప్రధానోపాధ్యాయుల సంఘం రాష్ట్ర గౌరవ అధ్యక్షులు,తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వ విశ్రాంత ఉద్యోగుల సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులైన గుండం మోహన్ రెడ్డి,లయన్స్ క్లబ్ 320డి జిల్లా ఛైర్మేన్ బుక్కినేని వెంకటేశ్వర్లు,ప్రవీణా చారిలు కలసి శాలువ కప్పి, పుష్పగుచ్ఛం అందించి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో చిన్నమైల్ దేవెందర్ రెడ్డి, బిజేపి నాయకులు,కార్యకర్తలు,వివిధ కాలనీల వాసులు పాల్గొన్నారు.ఈ సందర్భముగా అంజిరెడ్డి మాట్లాడుతు శాసమండలిలో ప్రజా గొంతుకగా మారి ప్రజా సమస్యల పరిష్కారం కోసం,విశ్రాంత ఉద్యోగుల, ఉపాధ్యాయుల, ఉద్యోగుల సమస్యల సాధన పట్ల అవిశ్రాంత కృషిచేస్తామని తెలిపారు.

# రంజాన్ పవిత్ర మాసం సందర్భంగా ముస్లిం మైనారిటీ యన్ ఆర్ ఐ షేక్ బాబు నూరుద్దీన్ గారి ఆర్థిక సహాయ సహకారాలతో అల్లా దయతో షేక్ అబ్దుల్ ఆధ్వర్యంలో నిత్యావసర సరుకుల వితరణ



నివాస్ న్యూస్ ప్రతినిధి

సత్యవేడు . వరదయ్యపాలెం మండలంలోని లింగమ నాయుడు పల్లి సి యల్ యన్ పల్లి గ్రామంలోని మసీద్ ఆవరణంలో సుమారు 30 మంది పేద కుటుంబాలకు నిత్యావసర సరుకులు అందించారు మంచి మనస్సుతో యన్ ఆర్ ఐ షేక్ బాబు నూరుద్దీన్ తలపెట్టిన సామజిక సేవా కార్యక్రమాల్లో భాగంగా ముస్లిమ్ ల పవిత్ర మాసం రంజాన్ సంధర్భంగా ఏదో ఒకటి చేయాలని షేక్ అబ్దుల్ తెలియజేయడంతో వెంటనే స్పందించి సుమారు 30 మందికి నిత్యావసరాల సరుకులు 25కేజీ ల బియ్యం బ్యాగ్, 1కేజీ గోధుమపిండి, 3కేజీల టమోటాలు,1కేజీ సేమియా, 1/2లీటరు నూనె, అందించడం జరిగింది ఈ కార్యక్రమం ప్రార్థన అనంతరం గ్రామ పెద్దల గ్రామ ప్రజలు సమక్షంలో అబ్దుల్ అందించారు ముఖ్యంగా ఈ కార్యక్రమానికి సహాయ సహకారాలు అందించినయన్ ఆర్ ఐ షేక్ బాబు నూరుద్దీన్ గారికి మరియు షేక్ అబ్దుల్ కు గ్రామ ప్రజలు ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపుతూ అల్లా ఆశీస్సులు ఎల్లప్పుడూ మీ మీద ఉండాలని మనసార కోరుకుంటూ ధన్యవాదాలు తెలిపారు...

# మృతురాలి కుటుంబాన్ని పరామర్శించిన గోగుల రాణా ప్రతాప్ రెడ్డి



నివాస్ న్యూస్ నర్సంపేట

నల్లబెల్లి మండలంలోని రంగాపురం గ్రామానికి చెందిన బీజేపీ మండల నాయకులు ఊటుకూరి చిరంజీవి వాళ్ళ అత్తమ్మ పులి ఐలమ్మ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందిగా వారి కుటుంబ సభ్యులను పరామర్శించిన బీజేపీ జిల్లా ప్రధానకార్యదర్శి గోగుల రాణా ప్రతాప్ రెడ్డి ఈ కార్యక్రమంలో బీజేపీ మండల అధ్యక్షులు తడుక వినయ్ గౌడ్,మండల నాయకులు వల్లే పార్వతలు,గుర్రపు నరేష్,బూత్ అధ్యక్షులు బల్ల రాజు,బీజేవైఎం జిల్లా ప్రధాన కార్యదర్శి అచ్చ దయాకర్,జిల్లా ఉపాధ్యక్షులు పల్లకొండ శ్రీను బీజేవైఎం జిల్లా కార్యదర్శి ఎర్ర రాజు, బనోత్ రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

# విజయమ్మ, షర్మిలలపై జగన్ సంచలన ఆరోపణ



ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 7

వైసీపీ అధినేత వైఎస్ జగన్ మోహన్ రెడ్డి ఇంట వెలుగుచూసిన ఆస్తుల పంచాయతీ అంతకంతకూ తీవ్ర రూపం దాలుస్తోంది. జగన్ తల్లి వైఎస్ విజయమ్మ, సోదరి వైఎస షర్మిలలు ఒకవైపు నిలవగా తన సతీమణి వైఎస్ భారతితో కలిసి జగన్ మరో వర్గంగా నిలిచారు. సరస్వతి పవర్ కంపెనీ షేర్ల విషయంలో ఇరు వర్గాలు ఆది నుంచి బిన్న వాదనలను వినిపిస్తున్నాయి. ప్రస్తుతం ఈ వివాదం హైదరాబాద్ లోని నేషనల్ కంపెనీస్ లా ట్రిబ్యూనల్ (ఎన్సీఎల్టీ) కోర్టులో విచారణలో ఉంది. ఎప్పటికప్పుడు ఈ కేసులో అటు విజయమ్మ తరఫున, ఇటు జగన్ తరఫున పిటిషన్లు, కౌంటర్లు దాఖలు అవుతున్నాయి. ఒకరు ఓ పిటిషన్ దాఖలు చేస్తే దానిపై వివరణ ఇస్తూ మరో వర్గం కౌంటర్ దాఖలు చేస్తోంది. ఆ కౌంటర్ కు ప్రతి కౌంటర్ కూడా దాఖలు అవుతోంది. ఇటీవల విజయమ్మ దాఖలు చేసిన పిటిషన్ లో అసలు సదరు కంపెనీలో జగన్ కు గానీ భారతికి గానీ చిల్లిగవ్వ కూడా వాటా లేదని ఆమె కోర్టుకు తెలిపారు. కంపెనీకి చెందిన మొత్తం 99 శాతం షేర్లు తన పేరు మీదే ఉన్నాయని కూడా విజయమ్మ తన పిటిషన్ లో పేర్కొన్నారు. తాజాగా జగన్ తన కౌంటర్ ను దాఖలు చేశారు. ఈ కౌంటర్ లో విజయమ్మ, షర్మిలలపై ఆయన సంచలన ఆరోపణలు చేశారు. తన పేరు, తన సతీమణి భారతి పేర్లపై ఉన్న షేర్లను తమకు తెలియకుండానే విజయమ్మ, షర్మిలలు వారి పేర్ల మీదకు మార్చుకున్నారని జగన్ ఆరోపించారు. ఈ సందర్భంగా కనీసం తన సంతకాన్నీ వారు తీసుకోకుండానే షేర్లను వారి పేర్లపైకి బదలాయించుకున్నారని ఆయన ఆరోపించారు. ఇలా జరిగిన షేర్ల బదలాయింపును నిలుపుదల చేయాలని ఆయన కోర్టును అభ్యర్థించారు. ఈ మేరకు విజయమ్మ, షర్మిలలతో సాడు సండూర్ పవర్, రిజిస్ట్రార్ ఆఫ్ కంపెనీస్ లను ఆయన ప్రతివాదులుగా పేర్కొన్నారు. జగన్ వాదనపై కౌంటర్లు దాఖలు చేసేందుకు విజయమ్మ తరఫు న్యాయవాదులు సమయం కోరడంతో కేసు తదుపరి విచారణను ఏప్రిల్ 3కు కోర్టు వాయిదా వేసింది.

# రైతులకు అందని రైతు భరోసా నిధులు

## తెలంగాణ ఉద్యమకారుడు రామలింగం



నివాస్ న్యూస్ ప్రతినిధి నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం.నూతన పెన్షన్ మంజూరు ఎప్పుడు ఆడబిడ్డలకు 2500 ఎప్పుడు ఇస్తారు ప్రభుత్వ ఉద్యోగులకు ఐదు డిఏలు ఎందుకు ఇవ్వడం లేదు ఎప్పుడు ఇస్తావు కళ్యాణ లక్ష్మి తులం బంగారం ఎక్కడ మంత్రి వర్గ విస్తరణ చేసుకొని దౌర్భాగ్యపు పరిస్థితులు ఉన్నారు రాష్ట్రంలో మీ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి ఒకటిన్నర సంవత్సరాలైనా ఇప్పటివరకు రైతు భరోసా ఎందుకు ఇవ్వలేదు ప్రజలకు చెప్పాలి రాష్ట్రం అప్పుల కుప్ప అని అంటున్న ముఖ్యమంత్రికి రేవంత్ రెడ్డి అధికారంలోకి రాకముందు ఇన్ని హామీలు ఎందుకు ఇవ్వాలని తెలియదా రామలింగం తెలంగాణ ఉద్యమకారుడు మక్తల్ కాంగ్రెస్ ప్రభుత్వం ఏర్పడి దాదాపు ఒకటిన్నర సంత్సరం అయినా కూడా ప్రజలకు ఇచ్చిన ఏ ఒక్క హామీ అమలు కావడం లేదని తెలంగాణ ఉద్యమ నాయకుడు రామలింగం రేవంత్ రెడ్డి ప్రభుత్వం పై దుమ్మెత్తి పోశారు రాష్ట్రం లో కాంగ్రెస్ పార్టీ వస్తె పేద ప్రజలకు ఎంతో కొంత సహాయం చేస్తారు అని నీ డమ్మీ మాటలను నమ్మి ఓట్లు వేస్తే ప్రజలని మోసం చేస్తున్నారు మీరు ఇచ్చిన ఆరు గ్యారెంటీలను అమలు చేయాలని బి ఆర్ ఎస్ పార్టీ నేతలు అడిగితే తప్పుడు కేసులు నమోదు చేయడం ఎంత వరకు సమంజసం అని ఆయన అన్నారు రేవంత్ రెడ్డి ఇప్పటి వరకు 34 సార్లు ఢిల్లి కి వెళ్లి ఆయన మన రాష్ట్ర రైతులకు ఓరగా పెట్టింది ఏమిటని ప్రశ్నించారు పేద ప్రజల కోసం 429 హామీలు ఇచ్చి ఇప్పుడు వాటిని తుంగలో తొక్కిన చరిత్ర మీ కాంగ్రెస్ ప్రభుత్వంది అని ఆయన మండిపడ్డారు రైతులకు వెంటనే రైతు భరోసా ఇవ్వాలి నూతనంగా వికలాంగులకు వృద్ధులకు మీ ప్రభుత్వం ఇస్తామన్న పెన్షన్ వెంటనే ఇవ్వాలి మహిళా విద్యార్థులకు స్కూటీలు ఇవ్వాలి మక్తల్ నారాయణ పేట కొడంగల్ ఎత్తిపోతల పథకంలో భూములు పోయిన రైతులకు నష్టపరిహారం ఎకరాకు 50 లక్షలు చెల్లించాలి అబద్ధాపు హామీలు ఇచ్చి తెలంగాణ ప్రజలను మోసం చేస్తున్నా నీ సర్కార్ ను బొంద పెట్టడానికి ప్రజలు సిద్ధంగా ఉన్నారు అని మర్చిపోవద్దు అని ఆయన హెచ్చరించారు

# అంతర్జాతీయ మహిళ దినోత్సవం శుభాకాంక్షలు తెలియజేసిన రాజంపేట టిడిపి యువ నాయకుడు పసుపులేటి పవన్ కుమార్



ఉమ్మడి అన్నమయ్య జిల్లా నివాస్ న్యూస్

మార్చి 8 మహిళలకు అంకితమైన రోజు ప్రతి సంవత్సరం మార్చి 8వ తేదీన అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా జరుపుకుంటారు మహిళలు దేనిలోనూ తక్కువ కాదంటూ అవును మానవజాతి మనుగడకు ప్రాణం పోసే మహిళ ఆకాశంలో సగం అవకాశాల్లో సగం అన్నింటా సగం అంటూ సామాజిక ఆర్థిక సాంస్కృతిక రాజకీయ విజయాలు సాధిస్తున్నారు ప్రపంచవ్యాప్తంగా గుర్తింపు పొందారు అంతర్జాతీయ మహిళా దినోత్సవ చరిత్ర అంతర్జాతీయ మహిళా దినోత్సవం 20వ శతాబ్దం ప్రారంభంలో ప్రారంభమైంది ఈ దినోత్సవ వేడుకలు ఉత్తర అమెరికా యూరప్ లోని కార్మిక ఉద్యమాల నుంచి ఉద్భవించాయి మొదటి జాతీయ మహిళా దినోత్సవాన్ని యునైటెడ్ స్టేట్స్ లో ఫిబ్రవరి 28వ తేదీ 1909 జరుపుకున్నారు 1908లో న్యూయార్క్ లో వస్త్ర కార్మికుల సమ్మె జ్ఞాపకార్థం సోషలిస్ట్ పార్టీ ఆఫ్ అమెరికా ఈ కార్యక్రమాన్ని నిర్వహించింది న్యూయార్క్‌లో సోషలిస్ట్ మహిళలు వస్త్ర కార్మికులు తక్కువ పని గంటలు అధిక వేతనాలు ఓటు హక్కును డిమాండ్ చేస్తూ నిరసనా తెలిపారు అలా మహిళా దినోత్సవ వేడుకలో ప్రారంభమయ్యాయి అవును నిరసన తెలిపారు అలా మహిళా దినోత్సవ వేడుకలు ప్రారంభమయ్యాయి యూరోపియన్ కార్యకర్తలు మహిళలకు ప్రత్యేక రోజును కేటాయించాలని ప్రచారం ప్రారంభించారు తమ ఓటు హక్కును డిమాండ్ చేశారు అంతేకాదు సమాన వేతనం పని హక్కుల కోసం న్యాయకత్వం వహించారు ఈసారి ఈ ర్యాలీలలో 10 లక్షల మందికి పైగా పాల్గొన్నారు తర్వాత 1910లో కోపెన్ హెగన్ లో జరిగిన అంతర్జాతీయ మహిళా సమావేశం క్లారా జెట్కిను జాతీయ మహిళా దినోత్సవం ప్రతిపాదించారు ఈ ఆలోచన ఆమోదించబడింది పసుపులేటి పవన్ కుమార్ తెలియజేశారు

# పవిత్ర రంజాన్ మాసం. ఇఫ్తార్ విందులో పాల్గొన్న ఎమ్మెల్యే





నివాస్ న్యూస్ ప్రతినిధి

నారాయణపేట జిల్లా మక్తల్ నియోజకవర్గం. లో పవిత్ర రంజాన్ మాసం పురస్కరించుకొని మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు ఏ. రవికుమార్ ఆధ్వర్యంలో మక్తల్ పట్టణ కాంగ్రెస్ పార్టీ మైనార్టీ నాయకుల సహకారంతో మక్తల్ మున్సిపాలిటీ పరిధిలోని 16వ వార్డులో గల షరీఫా మజీద్ లో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇవ్వడం జరిగింది, ఇట్టి ఇఫ్తార్ విందులో మక్తల్ నియోజకవర్గం శాసనసభ్యులు గౌరవ డాక్టర్ వాకటి శ్రీహరి పాల్గొన్నారు, ఇట్టి ఇఫ్తార్ విందును పురస్కరించుకొని ఎమ్మెల్యే ప్రసంగిస్తూ మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం చాలా పవిత్రమైన మాసం నెలరోజుల కఠినమైన ఉపవాస దీక్ష చేస్తున్న మైనార్టీ సోదరులకు రంజాన్ మాసం పురస్కరించుకొని శుభాకాంక్షలు తెలపడం జరిగింది, మక్తల్ ప్రాంతం మత సామరస్యాలకు ప్రతీక హిందూ.ముస్లిం అన్నదమ్ముల కలిసిపోతూ ఒకరి పండుగలకు మరొకరు శుభాకాంక్షలు తెలుపుకోవడం ఇక్కడి ప్రాంత ప్రజల సంస్కృతి, గత కొద్ది సంవత్సరాల నుండి ఇక్కడి షరీఫా మసీదులో మైనార్టీ సోదరులకు ఇఫ్తార్ విందు ఇస్తున్న మక్తల్ టౌన్ అధ్యక్షులు రవికుమార్.ని ఎమ్మెల్యే అభినందించారు, మైనార్టీ సోదరులతో ప్రత్యేకంగా ఎమ్మెల్యే విజ్ఞప్తి చేస్తూ తమ ప్రార్థన సమయంలో అల్లా దీవెనలు మక్తల్ నియోజకవర్గం ప్రజలపై ఉండాలని, మక్తల్ ప్రాంతం అభివృద్ధి చెందాలని, రైతులకు పంటలు బాగా పండాలని, ఆరోగ్యపరంగా అందరూ బాగుండాలని, అనారోగ్యంగా ఉన్న వారు త్వరగా ఆరోగ్యంగా కోలుకోవాలని, దేశ ప్రజలందరూ సుఖ సంతోషాలతో జీవించాలని ఇట్టి పవిత్ర రంజాన్ మాసంలో ప్రార్థన సమయంలో అల్లాతో ప్రార్థనలు చేయాలని మైనార్టీ సోదరులతో కోరడం జరిగింది, ఇఫ్తార్ సమయంలో ఎమ్మెల్యే మైనార్టీ సోదరులకు వివిధ రకాల పండ్లు ఖజూర్ లతో ఉపవాస దీక్షను విరమింప చేయడం జరిగింది, అనంతరం మసీదులో ఏర్పాటు చేసిన విందులో పాల్గొన్నారు, ఇట్టి ఇఫ్తార్ విందు కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ నాయకులు వివిధ మసీదుల అధ్యక్షులు , షరీఫా మసీద్ కమిటీ సభ్యులు, మక్తల్ మైనార్టీ సోదరులు తదితరులు పాల్గొన్నారు

# 3వ రోజు ఇంటర్ పరీక్షలకు 793 హాజరు..



నివాస్ న్యూస్ ప్రతినిధి

అశ్వారావుపేట : బుధవారం ప్రారంభం అయిన పరీక్షలు శుక్రవారానికి మూడో రోజుకు చేరాయి. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట లోని ప్రభుత్వ జూనియర్ కళాశాల, ముస్లిం మైనార్టీ బాలికల జూనియర్ కళాశాల, వీకేడీవీఎస్ రాజు జూనియర్ కళాశాలల్లో ఏర్పాటు చేసిన మూడు పరీక్షా కేంద్రాల్లో ఈ మూడూ కళాశాలతో పాటు దమ్మపేట మండలంలోని మందలపల్లి సాంఘీక సంక్షేమ గురుకుల కళాశాల, దమ్మపేటలోని గిరిజన సంక్షేమ శాఖ గురుకుల కళాశాల, అంకంపాలెం గిరిజన సంక్షేమ శాఖ బాలికల కళాశాల విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారు. ఈ మూడు కేంద్రాల్లో,ఆరు కళాశాల లు నుండి ప్రథమ సంవత్సరం ఆంగ్ల సబ్జెక్ట్ పరీక్షకు 837 మంది హాజరు కావాల్సి ఉండగా 793 మంది హాజరు అయ్యారు.

# చెక్ బౌన్స్ కేసులో రాంగోపాల్ వర్మపై నాన్ బెయిలబుల్ వారెంట్




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7**

చెక్ బౌన్స్ కేసులో ఆర్జీవీకి మూడు నెలల జైలుశిక్ష విధించిన జ్యుడీషియల్ కోర్టు కోర్టు తీర్పును సెషన్స్ కోర్టులో సవాలు చేసిన రాంగోపాల్ వర్మ పిటిషన్‌ను కొట్టేసిన మేజిస్ట్రేట్.. బెయిలుకు వీల్లేని అరెస్ట్ వారెంట్ జారీ చెక్ బౌన్స్ కేసులో ప్రముఖ దర్శకుడు రాంగోపాల్ వర్మపై ముంబై కోర్టు నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. ఈ కేసులో జ్యుడీషియల్ కోర్టు విధించిన జైలు శిక్షను రద్దు చేయాలన్న వర్మ అభ్యర్థనను తోసిపుచ్చిన కోర్టు అరెస్ట్ వారెంట్ జారీచేసింది. రాంగోపాల్ వర్మకు చెందిన సంస్థ తమకు ఇచ్చిన చెక్కు బ్యాంకులో చెల్లలేదంటూ 2018లో ఓ కంపెనీ పెట్టిన కేసులో ఈ పరిణామం చోటుచేసుకుంది. జనవరి 21న అంధేరీలోని జ్యుడీషియల్ మేజిస్ట్రేట్ (ఫస్ట్ క్లాస్) వైపీ పూజారి తీర్పును వెలువరిస్తూ నెగోషియబుల్ ఇన్‌స్ట్రుమెంట్స్ యాక్ట్ నిబంధనల ప్రకారం రాంగోపాల్ వర్మ శిక్షార్హమైన నేరానికి పాల్పడినట్టు నిర్ధారిస్తూ మూడు నెలల జైలు శిక్ష విధించారు. అలాగే, ఫిర్యాదుదారుడికి మూడు నెలల్లోగా రూ.3,72,219 చెల్లించాలని ఆదేశించారు. ఆర్జీవీ ఈ తీర్పును సెషన్స్ కోర్టులో సవాలు చేశారు. విచారించిన న్యాయస్థానం ఈ నెల 4న అప్పీల్‌ను తిరస్కరిస్తూ ఆయనకు వ్యతిరేకంగా నాన్ బెయిలబుల్ అరెస్ట్ వారెంట్ జారీ చేసింది. అలాగే, ఆయనకు విధించిన శిక్షను రద్దు చేసేందుకు కూడా నిరాకరించారు. అయితే, ఆర్జీవీ కోర్టుకు హాజరై బెయిలుకు దరఖాస్తు చేసుకోవచ్చని న్యాయమూర్తి తెలిపారు.

# బోరుగడ్డ అనిల్ కోసం అనంతపురం పోలీసుల గాలింపు.



**ఆంధ్రప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి 7**

తల్లికి అనారోగ్యం అంటూ డాక్టర్ సర్టిఫికేట్ సబ్మిట్ చేసి హైకోర్టులో మధ్యంతర బెయిల్ తీసుకున్న బోరుగడ్డ అనిల్. అయితే బోరుగడ్డ అనిల్ నిజంగా చెన్నై ఆస్పత్రికి వెళ్ళారా లేదా అనే దానిపై ఆరా తీస్తున్న పోలీసులు. బోరుగడ్డ సమర్పించిన డాక్టర్ సర్టిఫికేట్ ఫేక్ అని గుర్తించిన పోలీసులు. బోరుగడ్డ అనిల్ ఆచూకీ కోసం చెన్నైకి వెళ్లిన అనంతపురం పోలీసులు.

# నాకు భర్తతో ఎలాంటి విభేదాలు లేవుసింగర్ కల్పన




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7**

నేను ప్రాణాలతో ఉన్నానంటే భర్త, కూతురే కారణం ఒత్తిడి వల్లే నిద్రమాత్రలు తీసుకున్నా-కల్పన సరైన సమయంలో పోలీసులని అలర్ట్ చేయడంతో బతికానుల నాపై జరిగే ప్రచారంలో ఎలాంటి వాస్తవం లేదు-కల్పన

# ఆగిఉన్న లారీ ఢీ కొన్న ఐసర్

అశ్వారావుపేట రహదారిపై ఆగి ఉన్న లారీ ని అదుపు తప్పి ఐసర్ వ్యాన్ ఢీకొట్టింది. ఈ ఘటనలో డ్రైవర్ క్యాబిన్ లో ఇరుక్కుపోయాడు. వివరాలిలా ఉన్నాయి. స్థానిక కాకతీయ గేట్ సమీపంలో ఓ లారీ పార్కింగ్ చేసి ఉండగా.. రాజమండ్రి వైపు నుంచి ఖమ్మం వెళ్తున్న ఐసర్ వ్యాన్ ఎదురుగా వస్తున్న ఆటోను తప్పించే క్రమంలో అదుపుతప్పి పార్కింగ్ చేసి ఉన్న లారీ ను ఢీకొట్టింది. ఈ ప్రమాదంలో వ్యాన్ డ్రైవర్ శ్రీనివాసరావు క్యాబిన్ ఇరుక్కు పోగా, సమాచారం అందుకున్న స్థానిక అదనపు ఎస్సై రామ్మూర్తి ఘటన స్థలానికి చేరుకొని క్రేన్ సాయంతో డ్రైవర్ ను బయటకు తీశారు. ఈ ప్రమాదంలో డ్రైవర్ రెండు కాళ్లు విరిగిపోయాయి. అంబులెన్స్ లో స్థానిక ప్రభుత్వ ఆస్పత్రికి తరలించారు. ఆస్పత్రిలో ప్రథమ చికిత్స తర్వాత మెరుగైన వైద్యం కోసం విజయవాడ ఆస్పత్రికి తరలించారు.

# నేడు పార్టీ నేతలతో కేసీఆర్ సమావేశం



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7**

ఫాంహౌస్‌కు రావాల్సిందిగా కేసీఆర్ పిలుపు తాజా రాజకీయ పరిణామాలపై చర్చ ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థి ఎంపికపై చర్చ ఏప్రిల్ 27న బీఆర్ఎస్ ఆవిర్భావ దినోత్సవం భారీ బహిరంగసభకు కేసీఆర్ ప్లాన్ ఏప్రిల్ 10న హైదరాబాద్‌లో బి ఆర్ ఎస్. ప్రతినిధుల సమావేశం సిల్వర్ జూబ్లీ పేరుతో హైదరాబాద్ లేదా.. వరంగల్‌లో బహిరంగ సభకు ప్రణాళికలు అసెంబ్లీ సమావేశాల్లో అనుసరించాల్సిన వ్యూహంపై.. ఎమ్మెల్యేలకు దిశానిర్దేశం చేయనున్న కేసీఆర్

# గీసుకొండ మండలం కాంగ్రెస్ పార్టీ ప్రెస్ మీట్





**నివాస్ న్యూస్ ప్రతినిధి**

గీసుకొండ మండలం కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు తుమ్మలపల్లి శ్రీనివాస్ మాట్లాడుతూ కాంగ్రెస్ పార్టీ వ్యతిరేక కార్యకలాపాలకు పాలుపడుతున్న ఇతర పార్టీ లతో టిఆర్ఎస్ బిజెపి లతో లోయంగా ఒప్పందం ఏర్పరచుకొని కాంగ్రెస్ పార్టీ అభాష్పాలు చేయడం జరుగుతుంది కావున :గీసుకొండ మండల నాయకులు రాజకుమార్ మరియు అల్లం మర్రెడ్డి ని .ఈరోజు గీసుకొండ మండల సమన్వయ సమితి నిర్ణయం మేరకు ఇరువురిని కాంగ్రెస్ పార్టీ నుండి సస్పెండ్‌లి చేయడం జరిగింది ఈకార్యక్రమంలో లిపరకాల కాంగ్రెస్ పార్టీ అధికార ప్రతినిధి చాడ కోమురా రెడ్డి మాజీ ఎంపీపీ బీమా గాని సౌజన్య మరియు దూలం వెంకటేశ్వర్లు మాజీ ఎంపిటిసి మని గోపాల్ కిసాన్ సెల్ అధ్యక్షుడు పత్తి పొగాకు రవీందర్ కూసం రమేష్ సాంబరెడ్డి మార్కెట్ డైరెక్టర్ అకుల రుద్ర ప్రసాద్ గీసుకొండ మండల కాంగ్రెస్ ఎస్సీ సెల్ గొర్రె రాజు ఎల్కుర్తి కాంగ్రెస్ గ్రామ పార్టీ అధ్యక్షుడు నల్ల సురేష్ లాడె రాజు తిరుపతి రమేష్ భాస్కర్ అశోక్ కుమార్ మరియులి కాంగ్రెస్ నాయకులు కార్యకర్తలు పాల్గొన్నారు

# అనకాపల్లిలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య



**ఏపీ అనకాపల్లి నివాస్ న్యూస్ మార్చి 7**

అనకాపల్లి జిల్లా ఎస్ రాయవరం మండలం కోనవానిపాలెం గ్రామంలో ఇంటర్ విద్యార్థిని ఆత్మహత్య తుని శ్రీ చైతన్య కాలేజీలో ఇంటర్ సెకండ్ ఇయర్ చదువుతున్న (17) సృజన నిన్న సెకండ్ ఇయర్ ఎగ్జామ్ రాసి ఇంటికి వచ్చినప్పటి నుంచి డల్‌గా ఉన్న సృజన ఉదయం తండ్రి గ్రామంలో ఓ ఫంక్షన్‌కి వెళ్లి రాగా ఇంట్లో ఫ్యాన్‌కు ఉరి వేసుకుని ఆత్మహత్య చేసుకున్న సృజన కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్న ఎస్ రాయవరం పోలీసులు

# మొదటి పేజీ తరువాయి

## యూసఫ్ గూడా లోని నేషనల్ ఇన్స్టిట్యూట్ ఫర్ మైక్రో, స్మాల్, మీడియం

రుణాలు అందించాం 20వేల కోట్ల రుణాలు ఇవ్వాలని లక్ష్యం నిర్దేశించుకుంటే.. 22 వేల కోట్ల వరకు రుణ సౌకర్యం కల్పించాము మహిళా తన కళ్ళ మీద తన నిలబడాలి, రాజకీయ రంగంతోపాటు అన్ని రంగాల్లో విమాత్మక శక్తిగా ఎదగాలి రాజ్యాలు సొంతగా ఎలెలా మహిళలు ఎదగాలి మహిళలే అసలు సిసలు ఆర్థిక శాస్త్రవేత్తలు పుస్తకాల ఆర్థిక శాస్త్రవేత్తలు ఎందరో ఉంటారు.. కానీ ఆచరణలో, కుటుంబ నిర్వహణలో మహిళలే అత్యున్నత ఆర్థికవేత్తలు ప్రభుత్వం అందిస్తున్న ప్రోత్సాహంతో అతివలు అపూర్వ విజయాలు సాధిస్తున్నారు మహిళా అభివృద్ధితోనే సమాజం ప్రగతి సాధిస్తుంది వచ్చే మహిళా దినోత్సవం లోపు సామాజిక, రాజకీయ, ఆర్థిక రంగాల్లో రెండు మెట్లు ఎదిగేలా కృషిచేస్తం పారిశ్రామిక రంగంలో జాతీయ అంతర్జాతీయ స్థాయిలో ప్రతిభ కనబరిచిన పలువురు ప్రముఖులను సన్మానించిన మంత్రి సీతక్క

# అంతర్జాతీయ మహిళా దినోత్సవం శుభాకాంక్షలు తెలిపిన పసుపులేటి డెంటల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి శిరీష

**తిరుపతి జిల్లా నివాస్ న్యూస్**

మహిళా దినోత్సవం మార్చి 8 నిర్వహణ వెనుక చాలా చరిత్ర ఉంది చాలా దేశాల్లో మహిళలు నిర్వహించిన నిరసన ప్రదర్శనలు చేసిన ఉద్యమాలు మార్చి 8వ తేదీతో ముడిపడి ఉండటం ఇందుకు కారణం 1908 మార్చి 8న న్యూయార్క్ లోని ఓ దుస్తుల కంపెనీలో 15 వేల మంది మహిళా వర్కర్స్ తమ హక్కుల సాధన కోసం రోడ్డెక్కి పోరాడి విజయం సాధించారు ఈ విజయాన్ని స్మరించుకుంటూ ఆ మరుసటి ఏడాదిలో సోషలిస్ట్ పార్టీ ఫిబ్రవరి 28వ తేదీని అమెరికా జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించింది 1910లో డెన్మార్కు లోని కోపెన్హా గేన్లో లో 17 దేశాల నుంచి 100 మంది మహిళ ప్రతినిధులు హాజరై ప్రతి ఏటా అంతర్జాతీయ మహిళా దినోత్సవం నిర్వహించాలని ఒక తీర్మానం చేశారు అయితే ఒక ప్రత్యేకమైన తేదీ అంటూ నిర్ణయించకపోవడంతో మహిళా దినోత్సవాన్ని కొన్ని దేశాలు వేర్వేరు తేదీల్లోనే నిర్వహించుకుంటూ వచ్చాయి చివరకు ఐక్యరాజ్య సమితి 1975 ఏడాదిని అంతర్జాతీయ మహిళా ఏడాదిగా మార్చి 8వ తేదీని అంతర్జాతీయ మహిళా దినోత్సవంగా ప్రకటించింది అని పసుపులేటి డెంటల్ హాస్పిటల్ చైర్మన్ డాక్టర్ పసుపులేటి శిరీష పేర్కొన్నారు..



# నేను ఎవరిపై ఎలాంటి వ్యాఖ్యలు చేయలేదు

## ఫ్యాబ్రికేటెడ్ వీడియోలతో దుష్ప్రచారం అర్ధరహితం జర్నలిజానికి మచ్చ తెచ్చేలా వ్యవహరించొద్దు ప్యారా నగర్ డంపు యార్డు విషయంలో ప్రజలకు సంపూర్ణ మద్దతు ఎమ్మెల్యే మహిపాల్ రెడ్డి




**పటాన్ చేరు: మార్చి 7 (నివాస్ న్యూస్ ప్రతినిధి)**

ఫ్యాబ్రికేటెడ్ వీడియోలతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వ్యక్తులపై కఠిన చర్యలు తీసుకోవాల్సి వస్తుందని పటాన్చెరు శాసనసభ్యులు గూడెం మహిపాల్ రెడ్డి ఒక ప్రకటనలో తెలిపారు. రెండు రోజుల క్రితం ఎమ్మెల్యే క్యాంపు కార్యాలయంలో ప్యారా నగర్ డంపు యార్డు విషయంలో స్థానిక జేఏసీ నాయకులతో జరిగిన సమావేశంలో తాను కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఒక వీడియో వైరల్ కావడం పై ఆయన స్పందించారు. డంపు యార్డు విషయంలో జేఏసీ నాయకులతో మాట్లాడుతూ.. పార్టీలకు అతీతంగా ప్రతి ఒక్కరూ గుమ్మడిదల ప్రజలకు సంపూర్ణ మద్దతు అందిస్తున్నారని వారికి సూచించడం జరిగిందని తెలిపారు. ఈ క్రమంలో తాను కాంగ్రెస్ పార్టీపై అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఒక వీడియోను సృష్టించి కొన్ని యూట్యూబ్ ఛానల్స్ ప్రచారం చేయడం పట్ల ఆయన తీవ్ర విచారం వ్యక్తం చేశారు. తన వివరణతో పాటు కనీసం అందులో పాల్గొన్న వారి వివరణ తీసుకోకుండా వ్యక్తిగత ప్రతిష్టను దెబ్బతీసేలా వార్తలు ప్రసారం చేయడం సరి కాదని తెలిపారు. ఏ అంశంపై నైనా కుండబద్దలు కొట్టినట్లు మొహమాటం లేకుండా తన అభిప్రాయాన్ని చెప్పడం అందరికీ తెలిసిన విషయమేనని.. ఇలాంటి ఫ్యాబ్రికేటెడ్ వీడియోలను ప్రసారం చేస్తే ప్రజల్లో జర్నలిజంపై నమ్మకం పోతుందని ఆవేదన వ్యక్తం చేశారు. తనపై తప్పుడు ప్రచారం చేస్తున్న వారిపై న్యాయపరంగా ముందుకు వెళ్తామని తెలిపారు.

# గోదాములను తనిఖీ చేసిన జిల్లా వ్యవసాయ అధికారి

**నివాస్ న్యూస్ ప్రతినిధి**



ఈ రోజు జిల్లా వ్యవసాయ అధికారి కె.అనురాధ గారు గీసుగొండ మండలంలోని గొర్రెకుంట గ్రామపరిధిలోని ఎరువులు, పురుగు మందుల గోదాములను ఆకస్మికంగా తనిఖీ చెయ్యడం జరిగింది. ఆమె మాట్లాడుతూ మార్చ్, ఏప్రిల్ నెలలకు సరిపడా ఎరువులు రైతంగానికి అందుబాటులో ఉన్నాయని సరఫరాలో ఏవిధమైన ఇబ్బందులు లేవన్నారు. ఐతే రైతులు అవసరం మేరకే అవసరమున్న ఎరువులను వ్యవసాయ అధికారులు సూచించిన మోతాదు లో మాత్రమే వేసుకోవాలన్నారు. గోదాముల్లో ఎరువులన ఎఫ్ సి ఓ మార్గదర్శకాలకు లోబడి నిల్వ చెయ్యాలని లేకుంటే నోటీసులు ఇచ్చి లైసెన్స్ లను కాన్సల్ చేస్తామన్నారు. అనంతరం స్టాక్ రిజిస్టర్ లను, ఇన్వాయిస్ లను తనిఖీ చేసారు. ఈ కార్యక్రమం లో ఆమె వెంట స్థానిక మండల వ్యవసాయ అధికారి శ్రీ పి. హరిప్రసాద్, మార్క్ ఫెడ్ డి ఎం వై. రజినీకాంత్ రెడ్డి వున్నారు. అనంతరం కోరమండల్ పురుగుమందుల గోదామును కూడా తనిఖీ చేసి రికార్డ్స్ పరిశీలించారు. ఇన్సక్టిసైడ్స్ యాక్ట్, 1968 ప్రకారం స్టాక్ పాయింట్స్ లో పురుగు మందుల నిర్వహణ చెయ్యాలన్నారు. గడువు ముగిసిన పురుగు మందులను చట్టప్రకారం వేరుగా నిల్వ చేసి లేబ్లింగ్ చెయ్యాలని, కంపెనీలు సంబంధిత పురుగు మందు ప్యాకింగ్ పై తయారీదారు, అమ్మకం దారు మరియు ఉత్పత్తి కి సంబంధించిన వివరాలు స్పష్టంగా ముద్రించాలని అన్నారు. ఈ తనిఖీలో ఆమె వెంట ఏవో మరియు గోదాము ఇంచార్జి అశ్వాక్ అహ్మద్ ఉన్నారు పి. హరి ప్రసాద్ బాబు, మండల వ్యవసాయ అధికారి, గీసుగొండ

# ఎంచుకున్న అంశంలో లీనమై అభ్యసించాలి: డాక్టర్ జే.క్రిష్ణ ప్రసాద్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : ఎంచుకున్న అంశం (సబ్జెక్ట్ ) లో లీనం అయి చదివితేనే దానిపై పూర్తి అవగాహన చేకూరుతుందని ఆచార్య ఎన్.జి రంగ అగ్రికల్చరల్ యూనివర్సిటీ పూర్వ డీన్ అఫ్ అగ్రికల్చర్ డాక్టర్ జే.క్రిష్ణ ప్రసాద్ జేఆర్ఎఫ్ (జూనియర్ రీసెర్చ్ ఫెలోషిప్) విద్యార్థులకు(అభ్యర్థులకు) సూచించారు. అశ్వారావుపేట వ్యవసాయ కళాశాలలోని ఎస్సీ,ఎస్టీ విభాగం ఆద్వర్యంలో గురు,శుక్రవారాల్లో రెండు రోజులు పాటు జేఆర్ఎఫ్ పీజీ ఎంట్రన్స్ రాయబోయే ఏజీ బీఎస్సీ స్థానిక విద్యార్థులకు కెరీర్ గైడెన్స్ పై అవగాహన తరగతులు నిర్వహించారు. స్థానిక వ్యవసాయ కళాశాల అసోసియేట్ డీన్ జే. హేమంత్ కుమార్ అధ్యక్షతన జరిగిన ఈ అవగాహన తరగతులకు ముఖ్య వక్తగా జే.క్రిష్ణ ప్రసాద్ హాజరై విద్యార్థులకు ప్రేరణ కలిగించే విధంగా అతిథి ఉపన్యాసం ఇచ్చారు. పీజీ లో ఏ సబ్జెక్ట్ ను ఎంచు కోవాలో బీఎస్సీ ఏజీ లో చేరిన మొదటి సంవత్సరం మే నిర్ణయించుకుని ఒక లక్ష్యంతో చదవాలని తెలిపారు.ఒకే గ్రూపు ఎంచుకున్న వాళ్ళు తరుచూ సమూహ సమాలోచనలు చేస్తూ అనుమానాలను నివృత్తి చేసుకోవాలని అన్నారు. ఈ కార్యక్రమాన్ని ఎస్సీ,ఎస్టీ విభాగం ఇంచార్జీ కే.కోటేశ్వర్ సమన్వయం చేయగా, కళాశాల అధ్యాపకులు శ్రవణ్ కుమార్,రమేష్,పి. శ్రీలత, శిరీష,క్రిష్ణ తేజ,దీపక్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు.

# ఆర్టీసీ ఉద్యోగులకు డిఏ పెంపు?



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 07**

తెలంగాణ ప్రభుత్వం ఆర్టీసీ ఉద్యోగులకు శభవార్త చెప్పింది. యాజమాన్యంతో చర్చించి ఆర్టీసీ ఉద్యోగు లకు 2.5శాతం డీఏ ప్రకటిస్తున్నట్లు రవాణా, బీసీ సంక్షేమ శాఖ మంత్రి పొన్నం ప్రభాకర్ తెలిపారు. డీఏ ప్రకటనతో ప్రతినెలా ఆర్టీసీపై రూ.3.6కోట్ల అద నపు భారం పడుతుందని అన్నారు. మంత్రి పొన్నం ప్రభాకర్ 'ఎక్స్' వేదికగా ఆర్టీసీ ఉద్యోగులకు 2.5శాతం డీఏ విషయాన్ని ప్రకటించారు. మహాలక్ష్మి పథకం ప్రారంభించిన తరువాత ఇప్పటి వరకు 150 కోట్ల మంది మహిళలు ఉచితంగా ప్రయాణం చేశారని,దాదాపు 5వేల కోట్ల విలువైన ప్రయాణాన్ని మహిళలు ఉచితంగా ప్రయాణం చేసినట్లు మంత్రి వెల్లడించారు. మహా లక్ష్మి పథకం ప్రారం భం తరువాత దాదాపు ప్రతిరోజూ 14 లక్షల మహిళలు అదనంగా ప్రయాణం చేస్తున్నారని, దీనివల్ల ఉద్యోగులపై పనిఒత్తిడి పెరిగినా..వారు నిరంతరం శ్రమిస్తున్నారని మంత్రి పొన్నం ప్రభాకర్ అభినందించారు. రాష్ట్ర ప్రభుత్వం మహిళా సాధికారత దిశగా అడు గులు వేస్తుందని, మహిళా ప్రయాణికులు అదనంగా పెరగడంతో ఆర్టీసీ బస్సుల డిమాండ్ పెరిగిందని మంత్రి తెలిపారు. దేశంలోనే ఏ రాష్ట్రంలో లేనివిధంగా మొదటిసారి మహిళా సంఘాల చేత ఆర్టీసీ బస్సులు అద్దె ప్రాతిపదికన పెట్టి బస్సు లకు యజమానులను చేస్తూ మహిళా సాధికారత దిశగా తెలంగాణ ప్రభుత్వం విజయం సాధించిందని మంత్రి పొన్నం పేర్కొన్నారు. కోటి మంది మహిళలను కోటీశ్వరులను చేయడమే లక్ష్యంగా వివిధ పథకాలు ఇప్పటికే ప్రభుత్వం అమలు లోకి తీసుకువచ్చిందని తెలిపారు. ఇందిరా మహి ళా శక్తి ద్వారా మొత్తం 600 బస్సులు మహిళా సమైక్య సంఘాల ద్వారా ఆర్టీసీతో అద్దె ప్రాతిపదికన ఒప్పందం జరగగా. రేపు మహిళా దినోత్సవం సందర్భంగా మొదటి దశలో 150 బస్సులను ముఖ్య మంత్రి రేవంత్ రెడ్డి లాంఛ నంగా ప్రారంభించనున్నారని మంత్రి పేర్కొన్నారు.

# షోకాజ్ నోటీసు" తక్షణం ఉపసంహరించుకోవాలి

## విశాఖ ఉక్కు అఖిలపక్ష పోరాట కమిటీ




**గాజువాక, నివాస్ న్యూస్ మార్చ్ 7**

విశాఖ స్టీల్ యాజమాన్యం స్టీల్ సిఐటియు జె అయోధ్యరామ్ కు ఇచ్చిన షోకాజ్ నోటీస్ తక్షణం ఉపసంహరించుకోవాలని జిల్లా సిఐటియు ఉపాధ్యక్షులు ఎన్ రామారావు యాజమాన్యాన్ని డిమాండ్ చేశారు. నేడు స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ఆధ్వర్యంలో స్టీల్ ప్రధాన పరిపాలనా భవనం ఎదుట"షోకాజ్ నోటీస్ తక్షణం ఉపసంహరించుకోవాలి" కార్మిక సమస్యలు పరిష్కరించాలి అన్న ప్రధాన డిమాండ్ లతో ధర్నా నిర్వహించారు.ఈ ధర్నాను ఉద్దేశించి ఎన్ రామారావు మాట్లాడుతూ నేడు స్టీల్ ఉన్నత యాజమాన్యం పరిరక్షణ ఉద్యమాన్ని ప్రభావితం చేసే విధంగా కార్మిక సంఘాల ప్రతినిధులపై నిర్బంధాన్ని ప్రయోగించాలనే కుట్ర దీనిలో దాగి ఉందని ఆయన తీవ్రంగా విమర్శించారు. ఈ కర్మాగారంలో నేటి వరకు ఉన్న ప్రతి ప్రయోజనం పోరాటాల ద్వారానే సాధించుకున్నామని ఆయన గుర్తు చేశారు. పోరాటంలో అనైక్యతను సృష్టించడం కోసం ప్రభుత్వ యాజమాన్యాలు ఎంత ప్రయత్నించినా స్టీల్ కార్మికుల ఐక్యతన మరింతగా నిర్మించి పోరాటాన్ని మరింత ఉధృతం చేస్తామని ఆయన అన్నారు. కార్మిక సమస్యల పరిష్కారంలో యాజమాన్యం తన వైఖరిని మార్చుకోకుంటే తీవ్ర పరిణామాలు ఎదుర్కోక తప్పదని ఆయన హెచ్చరించారు. స్టీల్ గుర్తింపు యూనియన్ ప్రధాన కార్యదర్శి డి ఆదినారాయణ మాట్లాడుతూ ప్రభుత్వం ఇచ్చిన ప్యాకేజీ ద్వారా స్టీల్ పరిశ్రమలో సమస్యలు పరిష్కారం కావని ఆయన వివరించారు. దీనిని సమర్థవంతంగా నడపడం కోసం సమర్థవంతమైన నాయకత్వం కావాలని రాష్ట్ర ముఖ్యమంత్రి అభిప్రాయపడ్డారని ఆయన గుర్తు చేశారు. ఈ ప్యాకేజీ పై నేటికీ స్పష్టత లేదని స్టీల్ నిపుణులకు, మేధావులకు ఉందని ఆయన అన్నారు. ఈ విషయాలను ప్రభుత్వ పెద్దలకు వివరించే విధంగా తమ పోరాటాన్ని ఉధృతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. స్టీల్ సిఐటియు. జె .అయోధ్యరామ్ అధ్యక్ష ప్రధాన కార్యదర్శులు వైటి దాస్, యు రామస్వామి, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు కె ఎస్ ఎన్ రావు, రమణమూర్తి డివి రమణారెడ్డి, దొమ్మేటి అప్పారావు, డి సురేష్ బాబు, రామ్ కుమార్, విళ్ళ రామ్మోహన్ కుమార్, పరంధామయ్య, డేవిడ్ తదితరులు మాట్లాడుతూ యాజమాన్య నిరంకుశ చర్యలను తీవ్రంగా వ్యతిరేకించారు. తక్షణం యాజమాన్యం కార్మిక సమస్యలను పరిష్కరించడంలో తగు చర్యలు చేపట్టాలని వారు డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో స్టీల్ సిఐటియు నాయకులు కె గంగాధర్, బి అప్పారావు, పుల్లారావు, టివి కె రాజు, వి ప్రసాద్, స్టీల్ అఖిలపక్ష కార్మిక సంఘాల ప్రతినిధులు జె రామకృష్ణ, నమ్మి సింహాద్రి తదితరులు అధిక సంఖ్యలో కార్మికులు పాల్గొన్నారు.

# చిన్నారుల ఆరోగ్య సంరక్షణ పట్ల తల్లిదండ్రులు నిర్లక్ష్యంగా అప్రమత్తంగా ఉండాలి ఆరోగ్య విస్తరణాధికారి తనకాల సత్యనారాయణ



**గాజువాక, నివాస్ న్యూస్ మార్చి 7**

మీ 0–5 సంవత్సరాల చిన్నారుల ఆరోగ్య సంరక్షణ పట్ల తల్లిదండ్రులు ప్రత్యేక అవగాహనతో అనునిత్యం అప్రమత్తంగా ఉండాలని ఆరోగ్య విస్తరణాధికారి తనకాల సత్యనారాయణ తల్లిదండ్రులకు పిలుపునిచ్చారు, గాజువాక నియోజకవర్గంలో ఉన్న మహా విశాఖ నగరపాలక సంస్థ(జీవీఎంసీ)75వ వార్డు పరిధిలో ఉన్న పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)లో రాష్ట్రీయ బాల ఆరోగ్య కార్యక్రమం(ఆర్బీఎస్కే)లో భాగంగా చిన్నారులకు పుట్టికతో వచ్చే ఆరోగ్య సమస్యల గురించి తల్లిదండ్రులకు అవగాహన కార్యక్రమాన్ని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం పీహెచ్సీ పరిధిలో ఉన్న పదిహేడు అంగన్వాడీ కేంద్రాలు,పదకొండు ప్రభుత్వ పాఠశాలల్లో పీహెచ్సీ ముఖ్య వైద్యాధికారి డాక్టర్.కాసుకుర్తి రమేష్ బాబు ఆధ్వర్యంలో ఆహ్లాదకరమైన వాతావరణంలో పటిష్టంగా నిర్వహించడం జరిగింది,ఈ సందర్భంగా ఆరోగ్య విస్తరణాధికారి తనకాల సత్యనారాయణ మాట్లాడుతూ పెదగంట్యాడ ప్రాథమిక ఆరోగ్య కేంద్రం(పీహెచ్సీ)పరిధిలో ఉన్న అంగన్వాడీ కేంద్రాలు,ప్రభుత్వ పాఠశాలల్లో విద్యనభ్యసిస్తున్న చిన్నారులు, పిల్లలకు ఎత్తు(హైట్)బరువు(వెయిట్)తల(హెడ్)చుట్టు కొలతలు,చాతీ చుట్టు కొలతలను తీసుకోవడం జరిగిందని,ఆరోగ్య సమస్యలతో బాధపడుతున్న చిన్నారులకు,పిల్లలకు వైద్య సేవలను అందించడం జరిగిందని విపులంగా విశదీకరించారు,ఈ ఆరోగ్య సంరక్షణ కార్యక్రమంలో హెల్త్ విజిటర్ గెడ్డం జగదాంబ,ఫార్మసిస్ట్ గురుపాత్రుని వెంకట వేణు,ఏఎన్ఎం జక్కిలింకి వేదవతి, సీనియర్ అసిస్టెంట్ శేఖరమంత్రి శివ ప్రసాద్,కసిరెడ్డి సుజాత,సౌజన్య,టీబీ హెల్త్ విజిటర్ కసింకోట భూలక్ష్మీ,ఎఎన్ఎంలు,ఆశా వర్కర్లు,ఆరోగ్య కేంద్రం సిబ్బంది,చిన్నారుల తల్లిదండ్రులు,తదితరులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారుల బదిలీలు?




**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7**

తెలంగాణలో 21 మంది ఐపీఎస్ అధికారులను బదిలీ చేస్తూ రాష్ట్ర ప్రభుత్వం శుక్రవారం ఉత్తర్వులు జారీ చేసింది బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ ఇద్దరు ఐజీలు ఇద్దరు డిఐజీలు ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీలు ఉన్నారు. ఈ మేరకు సీఎస్ శాంతి కుమారి, ఈరోజు మధ్యా హ్నం ఉత్తర్వులు జారీ చేశారు. బదిలీ అయిన అధికారుల్లో ఒక అడిషనల్ డీజీ, ఇద్దరు ఐజీపీలు, ఇద్దరు డీఐజీలు ఉన్నారు. ఇద్దరు నాన్ క్యాడర్ ఎస్పీ లకు సైతం స్థాన చలనం కల్పించింది ప్రభుత్వం. మిగిలిన 14 మంది ఎస్పీలు బదిలీ అయ్యారు.

బదిలీ అయిన ఐపీఎస్?లు..

రామగుండం సీపీగా అంబర్ కిషోర్ ఝా
వరంగల్ సీపీగా సన్‌ప్రీత్ సింగ్
ఇంటెలిజెన్స్ ఎస్పీగా సింధూశర్మ
కామారెడ్డి ఎస్పీగా రాజేష్ చంద్ర
నిజామాబాద్ పోలీస్ కమిషనర్‌గా సాయిచైతన్య
కరీంనగర్ సీపీగా గౌస్ ఆలం
ఆదిలాబాద్ ఎస్పీగా అఖిల్ మహాజన్
నార్కోటిక్ బ్యూరో ఎస్పీగా రూపేష్
భువనగిరి డీసీపీగా అక్షాన్ష్ యాదవ్
సంగారెడ్డి ఎస్పీగా పంకజ్ పరితోష్
సిరిసిల్ల ఎస్పీగా గీతే మహేష్ బాబా సాహెబ్
వరంగల్ డీసీపీగా అంకిత్ కుమార్
మంచిర్యాల డీసీపీగా భాస్కర్
పెద్దపల్లి డీసీపీగా కరుణాకర్
సెంట్రల్ జోన్ డీసీపీగా శిల్పవల్లి
సూర్యాపేట ఎస్పీగా నరసింహ
సీఐడీ ఐజీగా ఎం.శ్రీనివాసులు
సీఐడీ ఎస్పీగా పి.రవీందర్
ఎస్ ఐ బి ఎస్.పిగా వై.సాయిశేఖర్
అడిషనల్ డీజీపీగా అనిల్‌కుమార్
ఉమెన్ సేఫ్టీ వింగ్ ఎస్పీగా చేతన

# కన్నడ నటి బంగారం స్మగ్లింగ్ కేసులో కీలక వివరాలు వెలుగులోకి



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7**

గతేడాది ఏకంగా 27 సార్లు దుబాయ్ వెళ్లి వచ్చిన రన్యా రావు కిలోల కొద్దీ బంగారు బిస్కెట్లు రహస్యంగా తీసుకు వచ్చిందన్న అధికారులు కిలో బంగారం తీసుకొస్తే రూ.లక్ష చొప్పున కమిషన్ దుబాయ్ నుంచి అక్రమంగా బంగారం తీసుకొస్తూ పట్టుబడ్డ కన్నడ నటి రన్యా రావు కేసులో సంచలన విషయాలు వెలుగులోకి వస్తున్నాయి. అధికారుల విచారణలో రన్యా రావు గతేడాది 27 సార్లు దుబాయ్ వెళ్లి వచ్చిందని తేలింది. దుబాయ్ వెళ్లిన ప్రతిసారీ తిరిగి వస్తూ కిలోల కొద్దీ బంగారం బిస్కెట్లను రహస్యంగా దాచి తెచ్చిందని బయటపడింది. కిలో బంగారానికి రూ. లక్ష చొప్పున కమీషన్ అందేదని నటి వెల్లడించినట్లు అధికారులు తెలిపారు. విమానాశ్రయంలో ఓ కానిస్టేబుల్ సాయంతో ప్రత్యేక మార్గంలో బయటపడేదని వివరించారు. రన్యా రావు తరచుగా దుబాయ్ పర్యటనకు వెళ్లడం, వెళ్లిన ప్రతిసారీ ఒకే తరహా దుస్తులు ధరించడంపై అధికారులకు సందేహం వచ్చింది. దీంతో కిందటి సోమవారం దుబాయ్ విమానం దిగిన నటిని నిశితంగా సోదా చేయగా దుస్తుల్లో అక్రమంగా దాచిన బంగారం బిస్కెట్లు బయటపడ్డాయి. దీంతో నటిని అదుపులోకి తీసుకున్న పోలీసులు.. ఆమెకు సహకరించిన కానిస్టేబుల్ ను కూడా అరెస్టు చేశారు.

స్మగ్లింగ్ కోసం స్పెషల్ గా డ్రెస్ డిజైన్

దుబాయ్ వెళ్లి వచ్చిన ప్రతిసారీ రన్యా రావు ఒకేరకమైన దుస్తులు ధరించేది. బంగారం స్మగ్లింగ్ చేయడానికి అనువుగా ప్రత్యేకంగా తయారు చేసిన జాకెట్స్, వెస్ట్ బెల్ట్స్‌ను ఉపయోగించేది. ఈ జాకెట్స్, బెల్ట్ ను నిశితంగా పరిశీలించగా లోపల రహస్యంగా దాచిన బంగారం బిస్కెట్లు బయటపడ్డాయని అధికారులు తెలిపారు. తండ్రి పోలీస్ అధికారి కావడంతో ఆయన పరపతి తమకు ఉపయోగపడుతుందనే ఉద్దేశంతో ఓ స్మగ్లర్ రన్యా రావును ఈ దందాలోకి దించాడని చెప్పారు. ఈ వ్యవహారంలో ఓ రాజకీయ నేత హస్తం కూడా ఉందని తెలిపారు. రన్యా రావు వెనకున్న కింగ్ పిన్, రాజకీయ నేత ఎవరనేది త్వరలో బయటకు రానుందని వివరించారు. బెంగళూరు విమానాశ్రయంలో కానిస్టేబుల్ తో పాటు మరికొందరు అధికారులు కూడా ఆమెకు సహకరించారని అనుమానిస్తున్నట్లు తెలిపారు.

ఆ గొడవతో రన్యా రావుపై నిఘా

ఇటీవల దుబాయ్ నుంచి బెంగళూరు చేరుకున్న సమయంలో విమానాశ్రయంలోని కస్టమ్స్ అధికారి ఒకరితో రన్యా రావుకు గొడవ జరిగింది. తన సమీప బంధువు అధికారాన్ని అడ్డుపెట్టుకుని సదరు అధికారిని అవమానించింది. దీంతో రన్యా రావు రాకపోకలపై సదరు అధికారి ఆరా తీశాడు. దుబాయ్ కి తరచూ వెళ్లి వస్తుండడంతో అక్కడ ఆమెకు వ్యాపారాలు ఏవైనా ఉన్నాయా అనే కోణంలో రహస్యంగా విచారించాడు. అలాంటివేమీ లేవని తేలడంతో రన్యా రావు దుబాయ్ టూర్లపై సందేహం పెరిగిందని, ఈసారి దుబాయ్ ఫ్లైట్ దిగాక ఆమెను నిశితంగా సోదా చేయాలని నిర్ణయించుకున్నాడు. ఈ క్రమంలోనే గత ఆదివారం రాత్రి ఆమె విమానం దిగి వచ్చినప్పుడు సోదా చేయగా బంగారం బిస్కెట్లతో దొరికిపోయింది.

# తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారు

**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7**




తెలంగాణ అసెంబ్లీ సమావేశాలకు ముహూర్తం ఖరారైంది. మార్చి 12వ తేదీ నుంచి తెలంగాణ అసెంబ్లీ బడ్జెట్ సమావేశాలు ప్రారంభం కానున్నాయి. మార్చి 27వ తేదీ వరకూ ఈ సమావేశాలు కొనసాగనున్నాయి. మరోవైపు సీఎం రేవంత్ రెడ్డి అధ్యక్షతన ప్రారంభమైన కేబినెట్ భేటీ సుదీర్ఘంగా కొనసాగుతోంది. ఈ కేబినెట్ భేటీలో పలు కీలక నిర్ణయాలు తీసుకున్నారు. కొత్తగా 10,950 విలేజ్ లెవల్ ఆఫీసర్ పోస్టులు, కొత్త రెవెన్యూ డివిజన్లు, కొత్త మండలాలకు 217 పోస్టులు మంజూరు చేస్తూ కేబినెట్ తీర్మానం చేసింది. 10 జిల్లా కోర్టులకు 55 పోస్టుల మంజూరుకు ఆమోదం తెలిపింది. మరోవైపు రేపు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బృందం మరోసారి ఢిల్లీకి వెళ్లనున్నది. ఎమ్మెల్యే కోటా ఎమ్మెల్సీ అభ్యర్థులపై కాంగ్రెస్ హైకమాండ్‌తో చర్చించనున్నది. ఆశావహుల సంఖ్య భారీగా పెరగడంతో ఎటూ తేల్చుకోలేక పోతున్నట్లు సమాచారం. సీఎం రేవంత్ రెడ్డితో పాటు డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క, మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి సహా ఎంపీలు, ఎమ్మెల్యేలు వెళ్లనున్నారు.

# ప్రభుత్వ డిగ్రీ ,పీజీ కళాశాలలో ముందస్తుగా ఘనంగా మహిళా దినోత్సవం

## ముఖ్య అతిథిగా హాజరైన తహసిల్దార్, డిప్యూటీ తహసిల్దార్

**బెల్లంపల్లి నివాస్ న్యూస్ మార్చి 7**

బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ మరియు పీజీ కళాశాలలో అంతర్జాతీయ మహిళా దినోత్సవం ముందస్తుగా శుక్రవారం నాడు ఘనంగా నిర్వహించారు. ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్ ఆధ్వర్యంలోఈ కార్యక్రమాన్ని ఘనంగా నిర్వహించారు.డిగ్రీ కళా శాల వివిధ విభాగాలలో మరిన్ని వనరులు సమ కూర్చు కోవలసిన ఆవశ్య కత గురించి ప్రిన్సిపాల్ వివరించారు. తహశీల్దార్ జోష్న మాట్లా డుతూ, మహిళా విద్యార్థు లకు మరియు మహిళ అధ్యాపకులందరికీ అంతర్జాతీయ మహిళా దినోత్సవశుభాకాంక్షలు తెలియజేశారు. సమాజం లోని అన్ని రంగాల అభివృద్ధిలో మహిళలు అత్యంత కీలకమని, అన్నారు. బెల్లంపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న వారిలో విద్యార్థులు ముం దున్నారని కొనియాడారు. అదేవిధంగా మహిళ అధ్యా పకులు సైతం కళాశాల విద్యాభివృద్ధికి కృషి చేస్తున్నారని తెలిపారు.

ఆలరించిన సాంస్కృతిక కార్యక్రమాలు

అంతర్జాతీయ మహిళా దినోత్సవాన్ని పురస్కరిం చుకొని పాడిన పాటలు అలరించాయి. ఆలోచింప జేశాయి. పలువురు విద్యా ర్థులు, వక్తలు మాట్లాడిన మాటలు ఆకట్టుకున్నాయి.




ఈ కార్యక్రమంలో కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ కాంపల్లి శంకర్, తహశీల్దార్ జోత్స్న, డిప్యూటీ తహసిల్దార్ కల్పన, కళాశాల ఉమెన్ ఎంపవర్మెంట్ కోఆర్డినేటర్ ఎం ఏ రేష్మ, అసిస్టెంట్ ప్రొఫెసర్లు, అధ్యాపకులు, బోధనేతర సిబ్బంది, విద్యార్థినీ, విద్యార్థులు పాల్గొన్నారు.

# పంచాయితీ కార్మికుల సమస్యలు పరిష్కరించాలి : సీఐటీయూ నాయకులు అర్జున్

**నివాస్ న్యూస్ ప్రతినిధి**




అశ్వారావుపేట : గ్రామపంచాయతీ కార్మికుల పెండింగ్ వేతనాలు వెంటనే విడుదల చేయాలని, కనీస వేతనం రూ. 26 వేలు ఇవ్వాలని,మల్టీపర్పస్ విధానాన్ని రద్దు చేయాలని, పంచాయతీ కార్మికులకు ప్రభుత్వ ఉద్యోగుల వలే గ్రీన్ ఛానల్ ద్వారా నేరుగా కార్మికుల అకౌంట్లో వేతనాలు చెల్లించాలని కోరుతూ గ్రామపంచాయతీ ఎంప్లాయిస్ వర్కర్స్ యూనియన్ సీఐటీయూ ఆధ్వర్యంలో స్థానిక ఎంపీడీవో కార్యాలయం ఎదుట ధర్నా నిర్వహించి సమస్యలతో కూడిన వినతిపత్రాన్ని అందజేశారు. ఈ సందర్భంగా సీఐటీయూ జిల్లా ఉపాధ్యక్షుడు పిట్టల అర్జున్ మాట్లాడుతూ గ్రామ పంచాయితీల లో వివిధ రకాల పారిశుధ్య పనులు చేస్తూ గ్రామీణ ప్రాంతాల్లోని ప్రజలకు సేవలు అందిస్తున్న గ్రామపంచాయతీ కార్మికుల వారి సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర ప్రభుత్వం తగిన శ్రద్ధ వహించడం లేదని అన్నారు. గ్రామపంచాయతీ కార్మికులకు గ్రీన్ ఛానల్ ద్వారా వేతనాలు చెల్లిస్తామని గత జనవరిలో ప్రకటించి నేటికీ రెండు నెలలు పూర్తి అవుతున్నప్పటికీ ఆ వాగ్దానాన్ని రాష్ట్ర ప్రభుత్వం మరిచి పోయింది అన్నారు.ప్రస్తుత రాష్ట్ర బడ్జెట్ సమావేశాలు జరుగుతున్న సందర్భంగా రాష్ట్ర ప్రభుత్వం ఇచ్చిన హామీ ప్రకారం పంచాయతీ కార్మికుల వేతనాలకు బడ్జెట్ కేటాయించే విధంగా ముఖ్యమంత్రి చొరవ తీసుకోవాలని,కార్మికుల బకాయిల వేతనాలు చెల్లింపులో జరుగుతున్న జాప్యాన్ని విడనాడాలని ఎస్టీ ఓ లలో నిలిచిపోయిన కార్మికుల వేతనాలు విడుదల చేయాలని,ఎండల తీవ్రత ను దృష్టిలో పెట్టుకొని ఒక పూట పనికి ఉత్తర్వులు ఇచ్చే విధంగా రాష్ట్ర ప్రభుత్వం చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేశారు.

# గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలి






**నివాస్ న్యూస్ నారాయణఖేడ్**

గ్రామపంచాయతీ కార్మికులకు ఉద్యోగ భద్రత కల్పించాలని పెండింగ్ జీతాలు చెల్లించాలని రాష్ట్ర కమిటీ పిలుపులో భాగంగా ఈరోజు నారాయణఖేడ్ ఆర్డీవో కార్యాలయం వద్ద సిఐటియు ధర్నా చేసి ఎమ్మార్వో గారికి వినతిపత్రం ఇవ్వడం జరిగింది ఈ సందర్భంగా సిఐటియు డివిజన్ కార్యదర్శి నల్లవల్లి రమేష్ మాట్లాడుతూ ప్రతి గ్రామ పంచాయతీ పరిధిలో కార్మికులు 10మరియు 15 సంవత్సరాల నుండి చాలీ చాలని వేతనాలతో పనిచేస్తున్నారు ప్రస్తుతం పెరిగిన ధరలకు అనుకూలంగా కుటుంబం పోషణ భారమైందని అన్నారు అధికారంలోకి రాక ముందు రాష్ట్ర ప్రభుత్వం గ్రామాలలో జిపి కార్మికులు లేకపోతే అశుభ్రం ఏర్పడుతుందని వారితోనే గ్రామాలు అద్దంల మెరుస్తున్నాయని మాట్లాడుతూ మా ప్రభుత్వం అధికారంలోకి వస్తే వారికి 18 వేల జీతం చేస్తామని అన్నారు అలాగే ఎవరికి సంబంధం లేకుండా జీతాలు నేరుగా కార్మికుని అకౌంట్లో పడేవిధంగా ప్రభుత్వం చేయబోతుందని హామీ ఇచ్చారు ఇప్పటివరకు ఇచ్చిన హామీలను నిలబెట్టుకోవడం సిగ్గుచేటు అని అన్నారు అలాగే కార్మికులు మరణిస్తే వారికి మట్టి ఖర్చులు 50,000 ఇవ్వాలని అలాగే వయసు రిత్యా కార్మికులను తొలగిస్తే గ్రామసభ పెట్టి తీర్మానం చేసి ఆ కుటుంబంలో ఉ ద్యోగం వర్తింప చేయాలి అలా చేయకుండా ఇష్టం వచ్చిన వారికే పెట్టుకుంటున్నారని అలాగే గతంలో పంచాయతీలో కారోబార్ వ్యవస్థ ఉండేదని ఇప్పుడు అవి వ్యవస్థ తీసివేసి మల్టీపర్పస్ విధానం తీసుకురావడం జరిగింది కొన్ని గ్రామాల్లో కార్యదర్శులు విధులకు సక్రమంగా హాజరు కాకుండా కారోబార్ వ్యవస్థ కొనసాగిస్తున్నారని అన్నారు దీంతో కార్మికులు ఇబ్బందులకు గురవుతున్నారు కొన్ని గ్రామపంచాయతీలో ఎలాంటి సమాచారం ఇవ్వకుండా ఆన్లైన్ నుండి పేరు తీసివేయడం జరుగుతుందని దీంతో కొంతమంది మన స్థానానికి గురై ఆత్మహత్య చేసుకుంటున్న పరిస్థితి ఉందన్నారు ఉ దాహరణకు ఈరోజు కంగ్టి గ్రామపంచాయతీ లో ఒకే పేరుతో ఉన్న ఇద్దరు శంకర్ కార్మికులు గా పనిచేస్తున్నారు దీంతో కార్యదర్శి శ్రీ శంకర్ ని తొలగించడంతో అలిగె శంకర్ నన్ను తీసివేశారని నేపంతో ఆత్మహత్య చేసుకున్నాడని కొన్ని ఆరోపణలు రావడం జరిగింది అలాగే రెగ్యులర్గా జీతాలు రాకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు పడుతూ కార్మికులు అప్పులు చేస్తున్న పరిస్థితి ఉందన్నారు ఇది కూడా వారిపై ప్రభావం చూపిస్తుందని కావున కార్మికులకు ప్రతినెల వేతనాలు చెల్లించాలని గతంలో ప్రభుత్వం ఇచ్చిన హామీలను నెరవేర్చాలని లేనియెడల సిఐటియు ఆధ్వర్యంలో కార్మికులను ఐక్యం చేసి ఉద్యమాలు చేస్తామని అన్నారు ఈ కార్యక్రమంలో సిఐటియు నాయకులు సతీష్ శివరాజ్ కార్మికులు 'బాలప్ప నర్సింలు ఎల్లయ్య సంజీవులు అంజయ్య మాణిక్యం తదితరులు పాల్గొన్నారు

# మోసపోయం గోసడుతున్నాం: రైతులు





**నివాస్ న్యూస్ నారాయణఖేడ్**

సాగునీరు లేక ఎండిపోతున్న పంట పొలాలను పరిశీలించి దుఃఖంతో ఉన్న రైతులను ఓదార్చిన / ఫౌండేషన్ ఛైర్మెన్ గుఱ్ఱపు మచ్చేందర్ అనంతరం ఆయన మాట్లాడుతూ చేతుకి అందకుంట పోతున్న పంటను చూసి విలపిస్తున్న రైతన్నను చూసి చలించి మండలంలోని కల్హేర్ మండలంలోని మార్డి,కృష్ణాపూర్,ఇంద్రనగర్,కల్హేర్ గ్రామాలలో సుమారు 1000 ఎకరాలకు పైగా వరి మరియు జొన్న పంట సాగునీరు లేక మరియు బోరు బావుల దగ్గర కూడా నీరు లేక ఎండి పోవటం జరిగింది.రైతుకు సుమారు ఎకరాకు 30వేల రూపాయల వరకు నష్టం జరుగుతుంది.కనుక అధికారులు స్పందించి నలవాగులో సరిపడ నీరు ఉన్న చివరి ఆయకట్టు వరకు నీటిని అందించక పోవటం వలన రైతన్నలు గోస పడుతున్నారని వ్యవసాయ శాఖ అధికారులు స్పందించి క్షేత్రస్థాయిలో పరిశీలించి రైతులను కాపాడుకోవాలి అని తెలియజేశారు . ఈ కార్యక్రమంలో ర్యాలమడుగు మాజీ ఎంపిటిసి అమ్రే నాయక్, కృష్ణాపూర్ తాజా మజి సర్పంచ్ కిష్టారెడ్డి, ఆకుల రాములు, కుమ్మరి భూమయ్య,అనుముల తుకారాం చెన్నారెడ్డి, తుకారం, గుర్రపు జ్ఞానేశ్వర్, రమేష్, శ్రీనివాస్, , సైదులు, రైతు సోదరులు నాయకులు తదితరులు పాల్గొన్నారు.

# ఏపీ హైకోర్టులో పోసాని కృష్ణ మురళికి బెయిల్ మంజూరు

**అమరావతి నివాస్ న్యూస్ మార్చి 7**

ప్రముఖ సినీ నటుడు పోసాని కృష్ణమురళికి ఏపీ హైకోర్టులో బెయిల్ మంజూ రైంది. కూటమి నేతలపై గతంలో అనుచిత వ్యాఖ్యలు చేశారంటూ ఆయనపై కేసును నమోదు అయిన సంగతి తెలిసిందే అయితే విజయవాడ, సూర్యాపేట, పీఎస్ లో నమోదైన కేసులో ఆయనపై ఎలాంటి చర్యలు తీసుకోవద్దని హైకోర్టు శుక్రవారం ఆదేశించింది ఓబులవారిపల్లె పోలీస్ స్టేషన్ లో నమోదైన కేసులో పోసానికి బెయిల్ మంజూ రు చేసింది.. పోసానిపై విశాఖ, చిత్తూరు జిల్లాల్లో నమోదైన కేసుల్లో తొందరపాటు చర్యలు తీసుకోవద్దని పోలీసులను ఏపీ హైకోర్టు ఆదేశించింది. తదుపరి విచారణ వచ్చే సోమవారానికి వాయిదా వేసింది. రాష్ట్రవ్యాప్తంగా తనపై నమోదైన కేసులకు సంబం ధించి క్వాష్ చేయాలంటూ హైకోర్టులో పిటిషన్ దాఖలు చేశారు పోసాని. తాను ఏదీ తప్పుగా మాట్లాడలేదని, సమాజంలో జరుగుతున్న విషయాలను ప్రస్తావించా నని, తనపై నమోదైన కేసులను క్వాష్ చేయాలని పోసాని కృష్ణమురళి కోర్టుని అభ్యర్థించారు. పోసానిపై రాష్ట్రవ్యాప్తంగా మరో 14 కేసులు ఉన్నాయి. తనపై నమోదైన కేసులను క్వాష్ చేయాలంటూ ఇటీవల హైకోర్టులో పిటిషన్ వేశారు పోసాని. తనపై ముందస్తు చర్యలు తీసుకోకుండా ఆదేశాలు ఇవ్వాలంటూ పిటిషన్ లో



పేర్కొన్నారు. పోలీసులు నమోదు చేసిన సెక్షన్లు తనకు వర్తించవని, తదుపరి చర్యలను నిలువరించాలని కోరారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ ను దూషించారం టూ పోసానిపై రాష్ట్రంలోని నాలుగు పోలీస్ స్టేషన్లలో కేసులు నమోదయ్యాయి. వాటిని క్వాష్ చేయాలని పిటిషన్ వేశారు. తనపై రాజకీయ ద్వేషంతోనే తప్పుడు కేసులు పెడుతు న్నారని పిటిషన్ లో పేర్కొన్న పోసాని.. ఆయా కేసుల్లో 41ఏ నోటీసులు వచ్చేలా ఆదేశాలు ఇవ్వాలని కోర్టును కోరారు.

# పిల్లల అమ్మకాల కేసులో కీలక సూత్రధారి వందన అరెస్టు



**హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7**

అహ్మదాబాద్ నుంచి పిల్లల్ని తెచ్చి హైదరాబాద్‌లో అమ్మిన వందన.. నలుగురు బ్రోకర్లకు నలుగురు పిల్లలను అమ్మిన వందన.. ఒక్కో చిన్నారిపై రూ. 5 లక్షలు వసూలు చేసిన వందన.. అహ్మదాబాద్‌కు చెందిన వందనను అరెస్ట్ చేసిన రాచకొండ పోలీసులు.. హైదరాబాద్ తీసుకొచ్చిరిమాండ్ చేసి.. 5 రోజుల కస్టడీ కోరిన పోలీసులు..

# ఆడదే జగతికి మూలం

**- చుంచు కుమార్ (సి కె) అఖిల భారతీయ ఎలక్ట్రానిక్ జర్నలిస్టు యూనియన్ రాష్ట్ర అధ్యక్షులు**



హైదరాబాద్ నివాస్ న్యూస్ మార్చి 7 ఆడదే ఆది, ఆడదే అంతం,
ఆమె చేతనే ప్రకృతి కాంతం!
జీవన దీప్తి ఆమె మౌలికం,
సత్యమంతా ఆమె మధురం!
తల్లి రూపంలో అనురాగ సాగరం,
భార్య రూపంలో సంసార సాగరం!
చెల్లిగా , వదినగా తోడు మమకారం
కుటుంబ చక్రం నడిపే జీవితకాలం!
పూలను మోస్తుంది, మమతగా పోస్తుంది,
తన వెూవముతో లోకం మెరిసిపోస్తుంది!
ఆడదే సృష్టికి మూల స్తంభం,
ఆమె లేనిదే సర్వం నిరర్థకం!
తన అక్షరాలతో విద్యా దీపం,
తన శక్తితో ధైర్యా భాస్కరం!
తన ప్రేమలో సమాధాన మార్గం,
తన మాటలో మధుర రాగం!
సావిత్రిలా సమాజంలో విద్యా వెలుగు,
ఝాన్సీరాణి గుర్తుకొచ్చే యోధ మణులు!
మదర్ థ్రెరిసా ప్రేమకు నిలువెత్తు రూపం,
కన్నతల్లి ప్రతిరూపం వెలకట్టలేని రుణం!
ఆడదే భూమికి జీవన సరస్వతి,
ఆమె లేనిదే వెలిసిన కనకవాటి!
ఆమె గౌరవించిన వాడే మేధావి,
ఆమెను తక్కువ చేసిన వాడే నిర్వీణి!
నింగిని అంటిన సత్య శిఖరం,
ఆమె నడిపే సమాజ కవనం!
ఆమె హస్తం అభివృద్ధి చిహ్నం,
ఆమె ఘనత సమాజంలో పదిలం!
అందుకే నమ్మండి, ఆడదే శక్తి,
ఆమెనే హోప్, ఆమెనే నోప్!
ఆమె ప్రేమను గౌరవించిన నాడే,
జీవితపు మహోత్సవం !
సమాజం సుఖవంతం!

# పటాన్ చేరు కాంగ్రెస్ లో రచ్చ


**-తల్లి లాంటి కాంగ్రెస్ పార్టీని కించపరిచేలా మాట్లాడితే సహించేది లేదు**

**-కాంగ్రెస్ పార్టీ నచ్చకపోతే ఏ పార్టీ నుంచి వచ్చావో ఆ పార్టీలోకి వెళ్లాపో...**

**-పటాన్ చేరు కాంగ్రెస్ నాయకులు**

పటాన్ చెరు: మార్చి 07 (నివాస్ న్యూస్ ప్రతినిధి)

ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి కాంగ్రెస్ పార్టీ పై చేసిన అనుచిత వ్యాఖ్యలను తీవ్రంగా ఖండిస్తూ ఎమ్మెల్యే వైఖరిపై తప్పుబడుతూ కాంగ్రెస్ నేతలు మండిపడ్డారు. ఈ సందర్భంగా అమీన్ పూర్ మునిసిపాలిటీ కాంగ్రెస్ పార్టీ కార్యాలయంలో కాంగ్రెస్ నేతలు మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. కాంగ్రెస్ బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి, చంద్రారెడ్డి మాట్లాడుతూ ప్యారా నగర్ డంపు యార్డు సమస్య పరిష్కారానికి జేఏసీ సభ్యులు, గుమ్మడిదల మండలంలోని ఆయా గ్రామాల ప్రజలు ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి వద్దకు వెళ్తే సపోర్ట్ చేయకుండా దుర్భాషలాడడం మంచిది కాదన్నారు. సమస్యను పరిష్కరించాల్సింది పోయి ఇష్టమొచ్చినట్లు మాట్లాడడం,కాంగ్రెస్ పార్టీపై దుర్భాషలాడి ఆత్మాభిమానం దెబ్బ తీయడం సరికాదన్నారు. కాంగ్రెస్ లో ఉండడం ఇష్టం లేకపోతే ఏ పార్టీ నుంచి వచ్చావో ఆ పార్టీలోకి వెళ్లాలన్నారు. ఎమ్మెల్యే తీరుపై కాంగ్రెస్ అధిష్టానానికి ఫిర్యాదు చేస్తామన్నారు. ఇకనైనా కాంగ్రెస్ పార్టీ పెద్దలు పార్టీని కించపరిచే విధంగా మాట్లడిన



వారిని వెంటనే పార్టీ నుండి సస్పెండ్ చేయాలని కోరారు. అయితె ఎమ్మెల్యే ఖండనకు రీ కౌంటర్ ప్యాబ్రికేటెడ్ వీడియోలతో తనపై తప్పుడు ప్రచారం చేస్తున్నారంటూ మీడియా ప్రకటన ఇచ్చిన ఎమ్మెల్యే గూడెం మహిపాల్ రెడ్డి పై జేఏసీ సెక్రటరీ రాజు గౌడ్ తీవ్ర స్థాయిలోమండిపడ్డారు. ఎమ్మెల్యేతో జరిగిన మీటింగ్ లో తానే ప్రత్యక్ష సాక్షినని,సమస్య పరిష్కరించాలని కోరిన వారిపై ఇష్టారీతిగా ఆగ్రహం వ్యక్తం చేస్తూ దుర్భాషలాడి నిరాశ పరిచారన్నారు. అధికార కాంగ్రెస్ లో ఉన్నారు సమస్యను మీరే పరిష్కరించాలని అడిగితే అదో లౌడల పార్టీ అని, బీఆర్ఎస్ పార్టీ నాది అని ఏం చేసుకుంటారో చేసుకోండి,నా చేతిలో ఏమీ లేదు అన్నారని ఆయన తెలిపారు.

# అర్హులైన ప్రతీ ఒక్కరికీ ఇందిరమ్మ గృహం: ఎమ్మెల్యే



**నివాస్ న్యూస్ ప్రతినిధి**

అశ్వారావుపేట : అర్హులైన ప్రతీ ఒక్కరికి నిలువ నీడ కల్పించడం మే కాంగ్రెస్ ప్రభుత్వం ధ్యేయం అని స్థానిక ఎమ్మెల్యే జారే ఆదినారాయణ అన్నారు. నియోజక వర్గం కేంద్రం అయిన అశ్వారావుపేట మండలం లో పైలెట్ ప్రాజెక్ట్ విభాగం లో ఎంపిక పాతరెడ్డిగూడెం లో ఆయన శుక్రవారం గృహ నిర్మాణాలకు ఆయన భూమి పూజ నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ అర్హులైన పేదలందరికీ సొంతింటి కలను నెరవేర్చటానికి ఇందిరమ్మ గృహాలను నిర్మిస్తున్నామని అన్నారు. ఈ కార్యక్రమంలో తహశీల్దార్ కృష్ణ ప్రసాద్,ఎంపీడీవో ప్రవీణ్ కుమార్, హౌసింగ్ డీఈఈ సుబ్రహ్మణ్యం పలు శాఖల అధికారులు కాంగ్రెస్ మండల నాయకులు గ్రామస్తులు కార్యకర్తలు అభిమానులు తదితరులు పాల్గొన్నారు.

# సీజనల్ హాస్టళ్ల పనితీరును మెరుగుపరుస్తాం!

## వలసల నివారణకు చరలు తీసుకుంటాం అసెంబ్లీలో రాష్ట్ర విద్య, ఐటి శాఖల మంత్రి లోకేష్

**ఆంధ్ర ప్రదేశ్ నివాస్ న్యూస్ మార్చి7**

అమరావతి యువగళం పాదయాత్ర ఆలూరు, ఆదోని కొనసాగుతున్నపుడు కుటుంబాలు మూకుమ్మడిగా వలసల వెళ్లడం చూశాను, ఒకే వాహనంపై 200మంది వెళ్లడం గమనించాను. అవన్నీ చూశాక ఇరిగేషన్, లిఫ్ట్ ఇరిగేషన్ ప్రాజెక్టులు పూర్తిచేసి, సాగు, తాగునీరు ఇస్తామని హామీ ఇచ్చాను. ఇచ్చిన మాట ప్రకారం సాగు, తాగునీరు ఇచ్చే బాధ్యత ఎన్ డిఎ ప్రభుత్వం తీసుకుంటుంది. నంద్యాల తర్వాత నేను కర్నూలుకు పాదయాత్రకు వెళ్లాను. రెండు ప్రాంతాల నడుమ ఎంతో వ్యత్యాసం కన్పించింది. కర్నూలు జిల్లాలో శివారు ప్రాంతాలకు సైతం సాగు, తాగునీరు అందించడమే మా లక్ష్యం. ఈ విషయాన్ని ఉప ముఖ్యమంత్రి పవన్ కళ్యాణ్ తో రెండుసార్లు చర్చించాను. గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో, లిటరసీలో కర్నూలు వెనుకబడి ఉందన్నది వాస్తవం. అందుకే రాబోయే డిఎస్సీలో కర్నూలుకు ఎక్కువమంది ఉపాధ్యాయులు రాబోతున్నారు. విద్యార్థులకు అపార్ ఐడి ని కేంద్రం మ్యాండేట్ చేస్తోంది. కెజి నుంచి పిజివరకు ఒక కంట్రోల్ రూమ్ పెట్టి విద్యార్థులను ట్రాక్ చేస్తాం, ఇందుకు అవసరమైన ఐటి ఇన్ ఫ్రాస్ట్రక్చర్ ను తయారు చేస్తున్నాం. ఒక్కరు కూడా డ్రాపవుట్ కాకూడదనే లక్ష్యంతో ముందుకు సాగుతున్నాం. సీజనల్ హాస్టల్స్ కు సంబంధించి కేవలం భోజనం పెట్టడానికి మాత్రమే అవకాశం ఉంది, హాస్టల్ వసతులు లేవు. కరువు ప్రాంతాల్లో ప్రజలు వేరేచోటకు వలసలు వెళ్లిన సమయంలో అక్కడ అడ్మిషన్లు ఇచ్చే అంశాన్ని పరిశీలిస్తున్నాం. హాస్టళ్ల పనితీరు, విద్యార్థుల ట్రాకింగ్ ఉంటేనే డ్రాపవుట్స్ తగ్గుతాయి. రాష్ట్రంలో 2024-25లో 121 సీజనల్ హాస్టళ్లు ఉండగా, వాటిలో 6,040 మంది విద్యార్థులకు భోజన వసతి కల్పించాం. ఇందుకోసం 6.04కోట్లు ఖర్చు పెడుతున్నాం. సీజనల్ హాస్టళ్ల నిర్వహణ ఇప్పటివరకు ప్రణాళికాబద్ధంగా లేదు. వివిధ సంవత్సరాల్లో ఎక్కువ, తక్కువలు ఉన్నాయి. పిల్లలకు మెరుగైన విద్య అందించాలన్నదే మా లక్ష్యం. పిల్లల వలసల నివారణకు గత ప్రభుత్వం పనిచేయలేదు. సీజనల్ హాస్టళ్ల పనితీరు మెరుగుదలకు అసెంబ్లీ



అయ్యాక శాసనసభ్యులతో చర్చిస్తాం. హాస్టళ్ల పనితీరు మెరుగు, గ్రాస్ ఎన్ రోల్ మెంట్ రేషియో, స్టూడెంట్ టీచర్ రేషియో మెరుగుదలకు వచ్చే మూడేళ్లు కలసి పనిచేద్దాం. బిసి, ఎస్సీ హాస్టళ్లను కన్వర్జెన్స్ చేసి సీజనల్ హాస్టళ్ల పనితీరు మెరుగుపర్చేందుకు చర్యలు తీసుకుంటాం. రాబోయే మూడేళ్లలో హాస్టళ్ల పనితీరులో మార్పు తెస్తాం. సీజనల్ హాస్టళ్లకు సంబంధించి పలు పత్రికల్లో ఆర్టికల్స్ వచ్చాయి, ఏ మీడియాలో వచ్చినా సీరియస్ గా తీసుకుంటున్నాం. రాబోయే రెండు, మూడునెలల్లో సీజనల్ హాస్టళ్ల పనితీరులో మార్పును గమనిస్తారని మంత్రి లోకేష్ పేర్కొన్నారు.

# నేతన్నల కోసం టెక్స్టైల్ పార్క్ నిర్మించండి

- ఆరోగ్య బీమా, 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీలను త్వరలో అమలు చేస్తాం.. మంత్రి ప్రకటన.
- చేనేతలకు మిని చేనేత క్లస్టర్ సాధించిన ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కి ధన్యవాదాలు.
- ముడి సరుకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించి చేనేతలను ఆదుకోండి.
- మంగళగిరి తరహా "వీవర్స్‌శాల" ఏర్పాటు చేయండి అసెంబ్లీలో ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి.

కోవూరు **నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్చి 7 శ్రీ పొట్టి శ్రీరాములు జిల్లా కోవూరు నియోజకవర్గం ఈరోజు అసెంబ్లీ సమావేశంలో వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి మాట్లాడుతూ సుప్రసిద్ధ పాటూరు జరీ చీరలు తయారఅయ్యే కోవూరు నుంచి ఎమ్మెల్యేగా ఎన్నికవడం భగవత్ సంకల్పం అన్నారు ఎమ్మెల్యే వేమిరెడ్డి ప్రశాంతి రెడ్డి. చేనేత రంగాన్ని బలోపేతం చేసే దిశగా తీసుకోవాల్సిన చర్యల గురించి శుక్రవారం ఆమె శాసనసభలో ప్రస్తావించారు. గతంలో సంగీత స్వరాలలా వినిపించే మగ్గాల చప్పుళ్ళ గత ప్రభుత్వ నిర్వాకాలతో మోగబోయాయని ఆవేదన వ్యక్తం చేశారు. కూటమి ప్రభుత్వం అధికారంలోనికి వచ్చాక నేతన్నలలో మళ్ళీ ఆశలు చిగురించాయని మంత్రి లోకేష్ మంగళగిరిలో చేనేతల సంక్షేమం కోసం చేపట్టిన విన్నూత్న పథకాలు రాష్ట్ర వ్యాప్తంగా విస్తరింప చేయాలని కోరారు. కోవూరు నియోజకవర్గంలోని పాటూరు పరిసర గ్రామాలలో పద్మశాలి, దేవాంగ, కైకాల, తొగట లాంటి 9 ఉప కులాల వారు 40 వేల వరకు వున్నారని చేనేత వృత్తి పై ఆధారపడి జీవనం సాగించే నేతన్నల సంక్షేమం కోసం కేంద్ర ప్రభుత్వ సహకారంతో 76 లక్షలతో మంజూరైన మిని క్లస్టర్ లో భాగంగా ప్రస్తుత ఆర్థిక సంవత్సరానికి గాను 20 లక్షలు విడుదల అయ్యాయన్నారు. అందుకు సహాయ సహకారాలు అందించిన ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, ఎంపి వేమిరెడ్డి ప్రభాకర్ రెడ్డి కు ఆమె ఈ సందర్భంగా ధన్యవాదాలు తెలిపారు. నేతన్నలను ఆర్థికంగా ఆదుకునే చేనేత సహకార సొసైటీలు రాష్ట్ర వ్యాప్తంగా 45 ఏర్పాటు కాగా కోవూరు నియోజకవర్గంలో 3 వున్నాయని వారికి ముడి సరకు, మార్కెటింగ్ సదుపాయం కల్పించాలని కోరారు. చేనేత రంగంలో అత్యాధునిక డిజైన్లకు సంబంధించిన సాంకేతిక పరిజ్ఞానాన్ని అభివృద్ధి చేసి కోవూరు ప్రాంతంలో టెక్స్టైల్ పార్క్ ఏర్పాటు చేసి యువతకు ఉపాధి కల్పించాలని ఆమె



విజ్ఞప్తి చేశారు. చేనేత కార్మికుల ప్రయోజనార్థం నిర్మించ తలపెట్టిన చేనేతభవనానికి సంబంధించిన స్థలం ఆక్రమణకు గురై వుందని దాన్ని అక్రమార్కుల చెర నుంచి విడిపించి కోవూరు నియోజకవర్గంలో చేనేత భవనం నిర్మించాలని ఆమె అభ్యర్థించారు. ఆరోగ్య భీమాతో పాటు చేనేతలకు 200 యూనిట్ల ఉచిత విద్యుత్ హామీల పురోగతిపై ఎమ్మెల్యే ప్రశాంతి రెడ్డి శాసనసభలో అడిగిన ప్రశ్నకు రాష్ట్ర చేనేత శాఖా మంత్రి సవిత సమాధానమిస్తూ హామీలకు సంబంధించి అతి త్వరలో నిర్ణయం తీసుకోనున్నట్టు తెలిపారు. చేనేత కార్మికులకు ఎన్ హెచ్ డి సి ద్వారా సబ్సిడీ రుణాలతో పాటు 50 సంవత్సరాలకే ఎన్టీఆర్ భరోసా పెన్షన్ సదుపాయం కలిపించినట్టు వివరించారు.

## సింగరాయకొండ కేంద్రంగా నడుస్తున్న క్రికెట్ బెట్టింగ్ సామ్రాజ్యం పై కన్నేసిన జిల్లా పోలీస్.

**జాడలేని కింగ్ పిన్ ఆచూకీ.**
**బుక్కీలను అదుపులోకి తీసుకుని విచారించిన పోలీసులు.**
**కింగ్ పిన్ తో పాటు మరో 10 పై కేసునమోదు.**
**ఆందోళన లో క్రికెట్ బెట్టింగ్ ముఠా.**
**ఐ పి ఎల్ మ్యాచ్ సందర్భంగా పోలీస్ క్షేత్ర స్థాయి నుండి నిఘా.**

సింగరాయకొండ **నివాస్ న్యూస్ ప్రతినిధి** మార్చి 7.

ప్రకాశం జిల్లా కోస్తా తీర ప్రాంతంలో, గ్రామీణ యువత బలహీనతలని సొమ్ము చేసుకుంటూ కుటుంబాలను ఛిద్రం చేస్తున్న సింగరాయకొండ క్రికెట్ బెట్టింగ్ సామ్రాజ్యం పై పోలేసుకు కన్నెర్ర చేశారు. బెట్టింగ్ ముఠా వెనుక అధికార, రాజకీయ పార్టీ నేతల ,పోలీస్ అధికారుల అండదండల తో బెట్టింగ్ ముఠా తమ దందాల తో పెద కుటుంబాలు కుదేలవితున్నాయి.కొంత కాలంగా ప్రకాశం జిల్లా సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధి లో నమోదయిన ఆత్మహత్య సంఘటనలు భయాందోళన కలిగిస్తున్నాయి. కొండపి నియోజకవర్గం జరుగుమల్లి మండలం పైడిపాడు గ్రామానికి చెందిన ఒకటుంబం తమ కుటుంబ సభ్యుడు క్రికెట్ బెట్టింగ్ ముఠా కారణంగా కుదేలాయి అప్పుల పాలై పెద్ద మొత్తం లో డబ్బు పోగొట్టుకుని కనపడకుండా పోయినా సంఘటన గురించి జిల్లా ఎస్పీ దామోదర్ దృష్టికి తీసుకుపోయారు.మా కుటుంబం తరహాలో మరే కుటుంబం క్రికెట్ బెట్టింగ్ ముఠా కారణంగా కుదేలు కాకుండా చర్యలు తీసుకోవాలని కోరడం పోలీస్ లలో కదలిక మొదలయింది. పోలీస్ ల లో వచ్చిన కదలిక పర్యవసానంగా దశాబ్ద కాలంగా సింగరాయకొండ కేంద్రంగా నడుస్తున్న క్రికెట్ బెట్టింగ్ పై జిల్లా ఎస్పీ దామోదర్ ఆదేశాలతో ఆయన స్వీయ పర్యవేక్షణలో సింగరాయకొండ, జరుగుమల్లి ఎస్సై లు సిఐ చావా హాజరత్తయ్య ఆధ్వర్యంలో సింగరాయకొండ క్రికెట్ బెట్టింగ్ ముఠా కింగ్ పిన్ మసనం వెంకటరావు అతని అనుచరుల పై నిఘా పెట్టి అందుబాటు ఉన్న పదిమందిని అదుపులోకి తీసుకుని విచారణ చేపట్టారు. క్రికెట్ బెట్టింగ్ ముఠా పై నిఘా పెట్టిన పోలీస్ లు మసనం అనుచరులు, చోటా మోటా బుకీల ను తమదైన పద్ధతిలో విచారించి కింగ్ పిన్ ఆచూకీ కోసం వారం రోజుల పైగా విచారించారు. పోలీస్ అదుపులో ఉన్న క్రికెట్ బెట్టింగ్ ముఠా సమాచారం తో వారి వారి మద్దతు దారులైన రాజకీయ నాయకులు పార్టీల సహకారం తో పోలీస్ ఉన్నత అధికారుల పై వత్తిడులు తెచ్చినట్లు ప్రజలు చర్చించుకుంటున్నారు. పై స్థాయిలో ఏమీ



జరిగినా సింగరాయకొండ పోలీస్ సర్కిల్ పరిధి లో మాత్రం అధికారులు జిల్లా అధికారుల ఆదేశాలతో సింగరాయకొండ సిఐ చావా హాజరత్తయ్య ఆధ్వర్యం లో ఎస్సై క్రికెట్ బెట్టింగ్ ముఠా కింగ్ పిన్ మసనం వెంకట్రావు తో పాటు మరో పదిమంది పై క్రిమినల్ కేసు నమోదు చేశారు. సింగరాయకొండ పోలీస్ స్టేషన్ పరిధిలో గతం లో ఎన్నడూ లేని విధంగా పోలీస్ రికార్డు లో క్రైమ్ నంబర్ 46/2025 తో కేసు నమోదైంది. ఈ కేసు లో మసనం వెంకట్రావు తో పాటు పిగిలి శివ క్రిష్ణ, కిలారి రామకృష్ణ, రావి రామారావు,మసనం వెంకటేశ్వర్లు,మసనం శింగయ్య, కరీం,మస్తాన్, నిస్సార్, సుబ్బారెడ్డి, నక్కా రమేష్ ల పై చేసి చట్టప్రకారం పోలీస్ లు చర్యలు చేపట్టారు. క్రికెట్ బెట్టింగ్ కేసులో ముద్దయిలుగా ఉన్న వారు త్వరలో జరగ బోయే ఇండియన్ ప్రీమియర్ లీగ్ క్రికెట్ మ్యాచ్ సందర్భంగా ఎక్కడా బెట్టింగ్ కి పాలపడకూడదని, దానికి భిన్నంగా వ్యవహరిస్తే కఠిన చర్యలు తప్పవని పోలీస్ లు హెచ్చరించారు.

చట్ట పరిదిలో ముద్దాయిలను విడిచి పెట్టారు. వీరి తోపాటు ఉన్న మరి కొందరి కోసం పోలీస్ లు చర్యలు చేపట్టినట్లు తెలుస్తుంది. ఎక్కడ క్రికెట్ బెట్టింగ్ ముఠా కదలికలు బెట్టింగ్ సమాచారం తెలిస్తే పోలీస్ కి తెలియ జేయ్యాలని పోలీస్ లు పిలుపు ఇచ్చారు.పోలీస్ చర్యలతో క్రికెట్ బెట్టింగ్ ముఠా గుండెల్లో రైళ్లు పరుగులు తీస్తున్నాయి. ఇంత కాలానికి సింగరాయకొండ పోలీస్ లు క్రికెట్ బెట్టింగ్ కింగ్ పిన్ తోపాటు ఆ ముఠా పై క్రిమినల్ కేసు నమోదు చేయడం పై సర్వత్ర చర్చించుకుంటున్నారు.

## పశువులకు గాలికుంటువ్యాధి నివారణకు చర్యలు

ఆలమూరు : **నివాస్ న్యూస్ ప్రతినిధి** పాడి రైతులు పశువులకు అందించే గాలికుంటువ్యాధి నివారణ చర్యలలో భాగంగా టీకాలు వేయించే కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని గుమ్మిలేరు వెటర్నరీ అసిస్టెంట్ సర్జన్ డాక్టర్ సుభాష్, టిడిపి సీనియర్ నేత చంద్రు శ్రీనివాస్ అన్నారు. మండలంలోని మోదుకూరులో శుక్రవారం పశుసంవర్ధశాఖ ఏడి ఎల్.అనిత ఆధ్వర్యంలో నిర్వహించిన గాలికుంటు వ్యాధి టీకాల కార్యక్రమాన్ని వారు ప్రారంభించారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ గాలికుంటు వ్యాధి నివారణకు టీకాలు ఒక్కటే మార్గమన్నారు. ఈ వ్యాధి నివారణకు సంబంధించి పశువులకు టీకాలు వేయడం ఎంతో ఉపయోగమన్నారు. అలాగే వ్యాధిసోకిన పాడి పశువుల్లో తగ్గేపాల ఉత్పత్తిని శాశ్వతంగా నివారించవచ్చన్నారు. కావున రైతులు ఈ కార్యక్రమాన్ని సద్వినియోగం చేసుకోవాలని కోరారు. అదే విధంగా గ్రామంలో యానిమల్ హస్బెంన్డ్రీ అసిస్టెంట్ కుంచె రమేష్, గోపాల్ మిత్ర నేతల ప్రకాష్ కలిసి రైతులకు అందుబాటులో ఉంటూ అనేక సేవలు అందిస్తున్నారని అభినందించారు. అనంతరం సుమారు 300 పశువులకు ఈ టీకాలను



అందజేశారు. ఈ కార్యక్రమంలో వైద్య సిబ్బంది రాంబాబు, జి.మహేష్, ఎం.ప్రకాష్, డి.మురళి, సత్తిరెడ్డి, రైతులు, తదితరులు పాల్గొన్నారు.

## కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు త్వరలో రోడ్ మ్యాప్

ఒంగోలు :**నివాస్ న్యూస్ ప్రతినిధి** జిల్లాలో కాంగ్రెస్ పార్టీ పటిష్టతకు త్వరలో రోడ్ మ్యాప్ రూపొందిస్తామని డిసిసి అధ్యక్షులు షేక్ సైదా వెల్లడించారు. పిసిసి అధ్యక్షురాలు వైఎస్ షర్మిలా రెడ్డి ఆమోదం మేరకు జిల్లాలోని వివిధ మండలాలు, పట్టణ పార్టీ అధ్యక్షులను డిసిసి అధ్యక్షులు గురువారం ప్రకటించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లా ప్రజల ఎదుర్కొంటున్న వివిధ సమస్యల పరిష్కారం కోసం నిరంతర పోరాటం చేయాలని కొత్త మండల, పట్టణ అధ్యక్షులను కోరారు.

## కయాదు సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా?



సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. ప్రస్తుతం సోషల్ మీడియాలో తెగ వినిపిస్తున్న పేరు కయాదు లోహర్. రీసెంట్ గా డ్రాగన్ మూవీతో ఆడియన్స్ ను అలరించిన ఈ అస్సాం బ్యూటీ సౌత్ ఇండస్ట్రీలో బాగా బిజీ అయిపోయింది. డ్రాగన్ మూవీలో కయాదు అందానికి, చిలిపితనానికి యూత్ మొత్తం ఫిదా అయిపోయారు. సోషల్ మీడియా ఓపెన్ చేస్తే చాలు ఎక్కడ చూసినా కయాదుకి సంబంధించిన ఫోటోలు, వీడియోలే కనిపిస్తున్నాయి. తక్కువ టైమ్ లోనే యూత్ మనసుల్ని కొల్లగొట్టి క్రష్ గా మారిన కయాదుకి సెలబ్రిటీ క్రష్ ఎవరో తెలుసా? రీసెంట్ గా తమిళనాడులోని ఓ ఈవెంట్ లో అమ్మడిని ఈ ప్రశ్న అడగ్గా అమ్మడు చెప్పిన ఆన్సర్ ఇప్పుడు నెట్టింట వైరలవుతోంది. తన సెలబ్రిటీ క్రష్ దళపతి విజయ్ అని, అందులో ఎలాంటి డౌట్ లేదని అమ్మడు తెలిపింది 1600 కోట్లు దళపతి తన క్రష్ అని చెప్పిన కయాదు, విజయ్ సినిమాలన్నింటిలో తనకు తేరి సినిమా అంటే చాలా ఇష్టమని చెప్పింది. అంతేకాదు, అదే ఈవెంట్ లో కయాదు విజయ్ ఫేమస్ సాంగ్ అపిడి పోడే పొడే సాంగ్ కు స్టేజ్ మీద డ్యాన్స్ వేసి అలరించింది. దీంతో విజయ్ ఫ్యాన్స్ ఆ వీడియోను వైరల్ చేస్తున్నారు. డ్రాగన్ మూవీ ప్రమోషన్స్ టైమ్‌లో టాలీవుడ్ లో తనకు ఐకాన్ స్టార్ అల్లు అర్జున్ అంటే ఇష్టమని చెప్పిన సంగతి తెలిసిందే. ఛావా ముగిల్ పేటె అనే కన్నడ సినిమాతో సినీ ఇండస్ట్రీకి పరిచయమైన కయాదు ఆ తర్వాత మలయాళంలో ఓ మూవీ చేసింది. అల్లూరి సినిమాతో టాలీవుడ్ లోకి ఇప్పటికే ఎంట్రీ ఇచ్చిన కయాదుకి ఆ సినిమా ఫ్లాప్ అవడంతో పెద్దగా గుర్తింపు రాలేదు. ఇప్పుడు డ్రాగన్ హిట్ అవడంతో అమ్మడికి ఒక్కసారిగా క్రేజ్ పెరిగింది. ప్రస్తుతం కయాదు, విశ్వక్ సేన్ సరసన ఫంకీ సినిమాలో నటిస్తున్న విషయం తెలిసిందే.

## రెండేళ్లు మహేష్ కి వనవాసం తప్పదు!

ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఎస్ ఎస్ ఎంబీ 29 షూటింగ్ ఒడిశాలో జరుగుతోన్న సంగతి తెలిసిందే. ఇప్పటికే రాజమౌళి అండ్ కో స్పాట్ కు చేరుకుని కీలక నటులపై షూటింగ్ మొదలు పెట్టారు. ఈ నేపథ్యంలో తాజాగా సూపర్ స్టార్ మహేష్ కూడా బుధవారం ఒడిశాకు చేరుకున్నారు. అనంతరం దేవ్ మాలి పర్వతంపై బస చేసే ప్రాంతానికి వెళ్లారు. ఆయనతో పాటు వెంట మలయాళం హీరో పృధ్వీరాజ్ సుకుమారన్ కూడా ఉన్నారు. ఈ చిత్రంలో పృధ్వీరాజ్ నటిస్తున్నాడా? లేదా? అని ఇంత వరకూ సందేహాలుండేవి. తాజాగా ఒడిశాలో ఆయన కూడా కనిపించడంతో పృధ్వీ ఎంట్రీ కూడా కన్ఫమ్ అయింది. ఈనెల 28 వరకూ తోలోమాలి, దేవ్ మాలి, మాచ్ ఖండ్ ప్రాంతాల్లో ఎంపిక చేసిన లొకేషన్లలో షూటింగ్ జరుతుంది. తోలోమాలి ప్రాంతంపై ఇప్పటికే చిత్రీకరణ కోసం ప్రత్యేకమైన సెట్లు కూడా వేసారు. మరికొన్ని రోజుల్లో మిగతా




నటీనటులు కూడా స్పాట్ కి చేరుకోనున్నారు. మహేష్ ఇలా అడవుల బాట పట్టడం అన్నది చాలా సంవత్సరాలకు జరుగుతోంది. గతలో సైనికుడు సినిమాలో ఓ యాక్షన్ సన్నివేశం కోసం కొన్ని వారాల పాటు ఓ ఏజెన్సీ కొండ, గుట్టల లోయ ప్రాంతంలో షూటింగ్ చేసారు. మహేష్ అడవులకు వెళ్లడం అదే తొలిసారి. ఆ తర్వాత ఏ సినిమా షూటింగ్ కి అడవుల్లోకి వెళ్లలేదు. మళ్లీ రాజమౌళి కారణంగా అడవుల బాట పట్టాల్సి వచ్చింది. ఈ సారి సినిమా మొదలు నుంచి ముగింపు వరకూ మహేష్ కి వనవాసం తప్పదు. ఎందుకంటే ఈ సినిమా కథ అలాంటింది. ఇదొక అడ్వెంచర్ థ్రిల్లర్ చిత్రం. ఆఫ్రికా అడవుల నేపథ్యంతో కూడిన కథ ఇది. దీనిలో భాగంగా ఆఫ్రికాలోనూ చాలా భాగం షూటింగ్ చేస్తారు. ఇప్పటికే కెన్యా లో కొన్ని లొకేషన్లు ఫైనల్ అయిన సంగతి తెలిసిందే. ఒడిశా షెడ్యూల్ పూర్తయిన తర్వాత ఆఫ్రికాకి వెళ్లే అవకాశం ఉంది. అలాగే రామోజీ ఫిలిం సిటీలో షూటింగ్ చేసినా? అందులోనూ అంతా అడవే. అక్కడ ఉన్నఅడవినే కాకుండా...అడవి నేపథ్యంలో భారీ సెట్లు కూడా సినిమా కోసం నిర్మిస్తున్నారు. ఆ రకంగా సినిమా పూర్తయ్యే వరకూ మహేష్ కి వనవాసం తప్పదు.

## భర్తతో విడిపోవడం ఏ స్త్రీకి అయినా బాధాకరం: నిహారిక

నిహారిక కొణిదెల తన భర్త, టెకీ చైతన్య నుంచి బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే. విభేదాలతో ఈ జంట విడిపోయింది.


నిహారిక కొణిదెల తన భర్త, టెకీ చైతన్య నుంచి బ్రేకప్ అయిన సంగతి తెలిసిందే. విభేదాలతో ఈ జంట విడిపోయింది. ప్రస్తుతం నిహారిక తన కెరీర్‌పై దృష్టి సారించింది. నిర్మాతగా, నటిగా జోడు గుర్రాల ప్రయాణాన్ని అద్భుతంగా సాగిస్తోంది. తాజా ఇంటర్వ్యూలో విడాకులతో తన కలత గురించి మాట్లాడింది. సెలబ్రిటీ హోదాతో సంబంధం లేకుండా, విడాకులు ఏ స్త్రీకైనా బాధాకరమైన అనుభవం అని నిహారిక అంగీకరించింది. విడాకుల గురించి ఆలోచిస్తూ ఎవరూ పెళ్లి బంధంలోకి ప్రవేశించరు. కానీ కొన్నిసార్లు పరిణామాలు వేరుగా ఉ



ంటాయి. కొన్ని అదుపు తప్పుతాయి. కష్టమైన నిర్ణయాలు తీసుకోవలసి ఉంటుంది ని తెలిపింది. జీవితంలో సవాళ్ల నుంచి చాలా నేర్చుకునేందుకు ఆస్కారం ఉంది. నిహారిక బాధాకరమైన ఘటన నుంచి బయటపడి పూర్తిగా సినిమా కెరీర్ పై దృష్టి సారించారు. ఇటీవలకమిటీ కుర్రోళ్ళు సినిమాను నిర్మించింది. తమిళ చిత్రంమద్రాస్కారన్ బాక్సాఫీస్ వద్ద ఆశించిన ఫలితం అందుకోలేదు.వాట్ ది ఫిష్ లో గ్లామరస్ పాత్రతో నిహారిక మెరిపించనుంది.

**నివాస్ న్యూస్ సినిమా**

## దిల్‌రూబా హీరోయిన్.. ఆ గొడవేంటి?



సినిమా ప్రమోషన్లలో ప్రెస్ మీట్స్, ఫోటోషూట్లు సాధారణం. కానీ కొన్నిసార్లు అవి అనూహ్య పరిస్థితులకు దారి తీస్తాయి. సినిమా ప్రమోషన్లలో ప్రెస్ మీట్స్, ఫోటోషూట్లు సాధారణం. కానీ కొన్నిసార్లు అవి అనూహ్య పరిస్థితులకు దారి తీస్తాయి. తాజాగా కిరణ్ అబ్బవరం, రుక్సర్ ధిల్లాన్ నటించిన దిల్‌రూబా మూవీ ట్రైలర్ లాంచ్ ఈవెంట్ అలాంటి పరిస్థితే నెలకొంది. ఈ ఈవెంట్‌లో హీరోహీరోయిన్లు, ఇతర తారాగణం పాల్గొనగా, మీడియా ఫోటోగ్రాఫర్స్, హీరోయిన్ రుక్సర్ ధిల్లాన్ మధ్య చోటుచేసుకున్న సంఘటన ఇప్పుడు చర్చనీయాంశమైంది. మీడియా ఫోటోగ్రాఫర్లు ఆమెను ప్రత్యేకంగా కూర్చొని పోజ్ ఇవ్వమని కోరగా, ఆమె అసౌకర్యంగా ఫీలవుతూ కొంత అసహనంగా స్పందించిందట. సాధారణంగా సినిమా ప్రమోషన్ కోసం నటీనటులు ఫోటోషూట్లను సహజంగానే తీసుకుంటారు. కానీ ఈ ఈవెంట్‌లో రుక్సర్ ధిల్లాన్ ఫోటోగ్రాఫర్స్‌కు అనుకోని షాక్ ఇచ్చినట్టు కనిపిస్తోంది. ఆమె ఫోటోలు క్లిక్ చేయడంపై అసంతృప్తిగా స్పందించడంతో, అక్కడున్న మీడియా వ్యక్తులు కూడా అసంతృప్తి వ్యక్తం చేసినట్లు తెలుస్తోంది. నిజానికి ఇలాంటి సంఘటనలు తరచుగా జరగవు. కానీ ఈసారి మీడియా ఫోటోగ్రాఫర్స్‌తో హీరోయిన్ మూడ్ కుదురుకోవడం లేదని స్పష్టంగా కనిపించింది. ఆమె అభ్యంతరం వ్యక్తం చేయడం మాత్రమే కాకుండా, మహిళలు ఇలాంటి అసౌకర్యానికి లోనైతే ఎలా ఉంటుందనే ప్రశ్నను కూడా ప్రెస్ మీట్‌లో లేవనెత్తడం చర్చనీయాంశమైంది. ఇదే సమయంలో మరో కోణం కూడా తెరపైకి వచ్చింది.